RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

తెలుగు దినపత్రిక...

VASTHAVA TELANGANA NEWS PAPER






ఆంధ్రప్రదేశ్ - తెలంగాణ సంపుటి : 11 సంచిక : 274 పేజీలు : 6 వెల: రూ : 2 గురువారం, 22 - ఫిబ్రవరి 2024


# కేసీఆర్ హైదరాబాద్‌ను అభివృద్ధి చేశారు : సీఎం రేవంత్



హైదరాబాద్ ,వాస్తవ తెలంగాణ న్యూస్ : రాజకీయాలు ఎలా ఉన్నా కేసీఆర్ హైదరాబాద్‌ను అభివృద్ధి చేశారని సీఎం రేవంత్ అన్నారు. కేసీఆర్ కంటే ముందున్న ముఖ్యమంత్రులు వైఎస్, చంద్రబాబు కూడా హైదరాబాద్‌ను డెవలప్ చేశారని తెలిపారు. హొటల్ వెస్టిన్‌లో సీఐఐ తెలంగాణ ఆధ్వర్యంలో విద్య, నైపుణ్యాభివృద్ధి %--% వ్యవస్థాపక అవకాశాలు అంశంపై నిర్వహించిన సమావేశంలో రేవంత్ పాల్గొని ప్రసంగించారు. ప్రపంచ దేశాలతో తెలంగాణ పోటీ పడాలన్నదే తమ విధానం అని రేవంత్ స్పష్టం చేశారు. పెట్టుబడిదారులు, పారిశ్రామికవేత్తలకు అన్నివిధాలుగా అండగా ఉంటాం. అభివృద్ధి విషయంలో తమ ప్రభుత్వానికి ఎలాంటి బేషజాలు లేవు. హైదరాబాద్ నగర అభివృద్ధి కోసం గత పాలకులు తీసుకున్న మంచి నిర్ణయాలను కొనసాగిస్తాం అని స్పష్టం చేశారు.తెలంగాణలో విద్య, ఉపాధి అవకాశాల కల్పనలో సీఐఐతో కలిసి ముందుకు నడుస్తాం అని సీఎం చెప్పారు. 64 ఐటీఐలను స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లుగా రూ. 2000 కోట్లతో అభివృద్ధి చేయబోతున్నాం అని తెలిపారు.




స్కిల్లింగ్ యూనివర్సిటీల ఏర్పాటు కోసం సంప్రదింపులు జరుపుతున్నాం. స్కిల్ డెవలప్‌మెంట్‌లో జాయిన్ అయిన విద్యార్థులకు డిగ్రీ సర్టిఫికెట్స్ ఇవ్వబోతున్నాం. తెలంగాణలో డ్రైపోర్ట్ ఏర్పాటు చేస్తాం. గతంలో ఔటర్ రింగ్ రోడ్ అవసరం లేదని కొందరు అన్నారు. ఇప్పుడది హైదరాబాద్‌కు లైఫ్ లైన్ గా మారిందని సీఎం రేవంత్ పేర్కొన్నారు.

## సమ్మక్క-సారక్కలకు ప్రణమిల్లుదాం.. మేడారం జాతరపై ప్రధాని మోదీ ట్వీట్



ప్రపంచంలోనే అతిపెద్ద గిరిజన పండుగ, తెలంగాణ కుంభమేళగా పిలిచే మేడారం సమ్మక్క సారక్క జాతర నేటి నుంచి ప్రారంభం కానుంది. ఈ సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు.'మేడారం జాతర.. గిరిజనుల అతిపెద్ద పండుగల్లో ఒకటి. ఈ జాతర భక్తి, సంప్రదాయం, సమాజ స్ఫూర్తిల గొప్ప కలయిక. మనం సమ్మక్క-సారక్కలకు ప్రణమిల్లుదాం. వారు అభివ్యక్తీకరించిన ఐక్యతా స్ఫూర్తిని, పరాక్రమాన్ని గుర్తు చేసుకుందాం. మన సాంస్కృతిక వారసత్వానికి చిరకాల స్ఫూర్తిగా నిలిచే ఈ సమ్మక్క-సారక్క మేడారం జాతర ప్రారంభోత్సవానికి శుభాకాంక్షలు' అంటూ ట్వీట్ చేశారు. ప్రస్తుతం ఈ ట్వీట్ వైరల్ అవుతోంది.

## ఓటర్ జాబితాలపై కీలక సూచనలు




దేశవ్యాప్తంగా త్వరలో జరిగే సార్వత్రిక ఎన్నికల కోసం కేంద్ర ఎన్నికల సంఘం అధికారులు దూకుడుగా ముందుకెళ్తున్నారు. లోక్ సభ ఎన్నికల కోసం దేశవ్యాప్తంగా ఈసీ అధికారులు పర్యటిస్తుండగా ఆంధ్రప్రదేశ్ లో శాసనసభ ఎన్నికలు కూడా ఉండటంతో మరింత ఫోకస్ పెట్టారు. ఇప్పటికే రెండుసార్లు కేంద్ర ఎన్నికల సంఘం అధికారులు రాష్ట్రంలో ఎన్నికల ఏర్పాట్ల గురించి కలెక్టర్లు, ఎస్పీలతో కీలక సమావేశాలు ఏర్పాటు చేశారు. ప్రశాంత వాతావరణంలో పాదర్శకంగా ఎన్నికలు జరిగేలా తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు దిశానిర్ధేశం చేశారు.

## తన పోటీ చేసే స్థానంపై ఫుల్ క్లారిటీ ఇచ్చేసిన పవన్ కల్యాణ్



భీమవరం, ఫిబ్రవరి 21, వాస్తవ తెలంగాణ న్యూస్ : ఏపీ రాజకీయాల్లో పొత్తులపై క్లారిటీ రాబోతోందా ? టీడీపీ, జనసేన, బీజేపీ పొత్తులపై కొనసాగుతున్న డైలమాకు ఫుల్ స్టాప్ పడబోతోందా ? పవన్ కల్యాణ్ ఢిల్లీ పర్యటన ఖరారు కావడంతో ఇప్పుడు ఇదే రకమైన చర్చ మొదలైంది. భీమవరంలో పర్యటిస్తున్న పవన్ కల్యాణ్ .. బుధవారం సాయంత్రం ఢిల్లీ వెళ్లబోతున్నారు. బీజేపీ ముఖ్యనేత అమిత్ షాతో సీట్ల సర్దుబాటు అంశంపై పవన్ కల్యాణ్ సమావేశం కానున్నారని తెలుస్తోంది. పవన్ కల్యాణ్ ఢిల్లీ టూర్ ఖరారు కావడంతో.. ఏపీలో పొత్తుల వ్యవహారం ఓ కొలిక్కి వచ్చే అవకాశం ఉందని వార్తలు వినిపిస్తున్నాయి. బుధవారం భీమవరం పర్యటనకు వచ్చిన పవన్ కల్యాణ్.. నేరుగా టీడీపీ జిల్లా అధ్యక్షురాలు సీతారామలక్ష్మి ఇంటికి వెళ్లారు. అక్కడ నర్సాపురం పరిధిలోని టీడీపీ ఎమ్మెల్యే, ఇన్‌ఛార్జులతో సమావేశమయ్యారు. తాను భీమవరం నుంచి పోటీ చేయబోతున్న విషయాన్ని ఈ సమావేశంలోనే పవన్ కల్యాణ్ వారికి తెలియజేశారు. ఇదే విషయాన్ని టీడీపీ ఉండి మాజీ ఎమ్మెల్యే శివరామరాజు టీవీ9కు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో తెలిపారు. అరగంటపాటు అక్కడ టీడీపీ నేతలతో సమావేశమైన పవన్ కల్యాణ్.. అనంతరం భీమవరం టీడీపీ మాజీ ఎమ్మెల్యే రామాంజనేయులు ఇంటికి వెళ్లారు. భీమవరం నుంచి టీడీపీ తరపున సీటు ఆశిస్తున్న రామాంజనేయులును కలిసి చర్చలు జరపనున్నారు.భీమవరంలో మధ్యాహ్నం 3 గంటలకు జనసేన నేతలతో పవన్ కల్యాణ్ సమావేశం కానున్నారు. భీమవరం నుంచి మరోసారి తాను పోటీ చేసే విషయంపై ఈ మీటింగ్‌లోనే పవన్ కల్యాణ్ వారికి క్లారిటీ ఇవ్వనున్నారని తెలుస్తోంది. గత ఎన్నికల్లో భీమవరం నుంచి పోటీ చేసి ఓడిన పవన్ కల్యాణ్.. మళ్లీ ఎక్కడి నుంచి పోటీ చేస్తారనే అంశంపై సస్పెన్స్ నెలకొంది. ఈ సస్పెన్స్‌కు తెరదించుతూ మరోసారి భీమవరం నుంచి పోటీ చేసే విషయంలో పవన్ కల్యాణ్ స్పష్టంగా చెప్పడం ఏపీ రాజకీయాల్లో కీలక పరిణామంగా మారింది.భీమవరం నుంచి పోటీ చేసే విషయంలో స్పష్టత ఇచ్చిన పవన్ కల్యాణ్.. తన ఢిల్లీ పర్యటన ద్వారా ఏపీలో పొత్తులపై నెలకొన్న సస్పెన్స్‌కు కూడా తెరదించే అవకాశం ఉందని ప్రచారం సాగుతోంది. పవన్ కల్యాణ్ ఢిల్లీ వెళ్లి బీజేపీ పెద్దలతో సమావేశమైతే.. పొత్తులపై దాదాపుగా ఓ క్లారిటీ వచ్చినట్టే అనే చర్చ జరుగుతోంది.

## డా. కొల్లూరి చిన్నాకు మరో అరుదైన గౌరవం



"సేవా భూషణ్" అవార్డు కు ఎంపిక !

పెడన పట్టణ ఆర్యవైశ్య ప్రముఖులు, అఖిలభారత ఆర్యవైశ్యుల పరిరక్షణ సమితి వ్యవస్థాపకులు, కొల్లూరి చారిటబుల్ ట్రస్ట్ (కెసిటి) వ్యవస్థాపకులు, పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు డా. కొల్లూరి సత్యనారాయణ (చిన్నా) మరొక అరుదైన గౌరవం అందుకోనున్నారు. తెలంగాణ రాష్ట్రం పెద్దపల్లి జిల్లా గోదావరిఖనికి చెందిన వెలుగు సామాజిక స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకులు డా. సురభి శ్రీధర్ ఉగాది పండుగ ను పురస్కరించుకొని నిర్వహిస్తున్న ఉగాది పురస్కారాలకు ఆర్యవైశ్య పెద్దలు డా. కొల్లూరి చిన్నా ను సేవాభూషణ్ జాతీయ అవార్డుకు డా. సురభి శ్రీధర్ ఎంపిక చేశారు. గత నాలుగు దశాబ్దాలు పైబడి పెడన పట్టణ మరియు పరిసర ప్రాంత నిరుపేద ప్రజలకు డా. కొల్లూరి చిన్నా చేసిన నిస్వార్థ సేవలను గుర్తించి ఈ ప్రతిష్టాత్మక అవార్డుకు ఎంపిక చేశారు. ఏప్రిల్ 21న గోదావరిఖనిలో నిర్వహించనున్న ఉగాది పురస్కారాలు కార్యక్రమంలో ఈ ప్రతిష్టాత్మక సేవాభూషణ్ అవార్డును డా. కొల్లూరి చిన్నా అందుకోనున్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ఉభయ తెలుగు రాష్ట్రాలలో నిరుపేద ప్రజలకు వివిధ స్వచ్ఛంద సేవా సంస్థల ద్వారా వైద్య, విద్య, సేవ రంగాల్లో అత్యుత్తమ సమాజ సేవ లు అందించిన వ్యక్తులను, కళాకారులను గుర్తించి వివిధ అవార్డులకు ఎంపిక చేయడం జరుగుతుంది. వెలుగు సామాజిక స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకులు డా. సురభి శ్రీధర్ ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఉగాది పురస్కారాలకు ఆంధ్రప్రదేశ్ నుండి సేవా రంగంలో ఎంపికైన మొదటి వ్యక్తి డా. కొల్లూరి చిన్నా కావడం విశేషం. ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవం శ్రీ వాసవి మాత ఆశీస్సులతో మరిన్ని ఉన్నతమైన అవార్డులు అందుకోవాలని అకాంక్షిస్తూ పెడన పట్టణ ఆర్యవైశ్య సంఘం, మండల ఆర్యవైశ్య సంఘం, ఆర్యవైశ్య యువజన సంఘం, వాసవి సేవాదళ్, శ్రీ వాసవి మహిళా మండలి, కృష్ణాజిల్లా ఆర్యవైశ్య సంఘం, ప్రతినిధులతో పాటు పలువురు పుర ప్రముఖులు డా. కొల్లూరి చిన్నా ను అభినందించారు.

# నామ్ గోవర్ధన్ రెడ్డి మృతి పార్టీ కి తీరని లోటు ఎం పి ఆర్




రామంతపూర్, ఫిబ్రవరి 21 ( వాస్తవ తెలంగాణ ):ఓల్డ్ రామంతాపూర్ కు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోవర్ధన్ రెడ్డి మృతి కాంగ్రెస్ పార్టీ కి తీరని లోటు అని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి ,ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి ,టీపీసీసీ ప్రతినిది తౌఫిక్ ,వల్లపు శ్రీకాంత్ యాదవ్ ,సందీప్ ,భాస్కర్ లు అయన మృతికి సంతాపం వ్యక్తం చేశారు.కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు ఆయన చేసిన సేవలు మరువలేనిదన్నారు.వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. వారి కుటుంబానికి దేవుడు మనోధైర్యం కల్పించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. వారి కుటుంబానికి పార్టీ అండగా నిలుస్తుందని తెలిపారు.

# సీనియర్ కాంగ్రెస్ నాయకురాలు చింతల నిర్మల రెడ్డి ఆధ్వర్యంలో మహిళలకు చీరల పంపిణీ



**-అనారోగ్యంతో ఉన్న మహిళకు ఆర్థిక సహాయం చేసిన నిర్మలరెడ్డి**



**చిలుకా నగర్, ఫిబ్రవరి 21 ( వాస్తవ తెలంగాణ ):** సీనియర్ కాంగ్రెస్ నాయకురాలు చింతల నిర్మల రెడ్డి ఆధ్వర్యంలో చిల్కానగర్ 7వ డివిజన్ లో మహిళలకు చీరల పంపిణీ చేశారు. అనారోగ్యం తో ఉన్న ఒక మహిళకు పండ్లు , కొంత ఆర్థిక సహాయం చేసారు ఈ కార్యక్రమం లో సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఐ ఎన్ టి యు సి స్టేట్ వైస్ ప్రెసిడెంట్ పసునూరి ప్రకాష్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వంద మంది మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్మలా రెడ్డి మాట్లాడుతూ మున్ముందు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సేవాకార్యక్రమాలు చేస్తానని మీ అందరి సహకారం తో ప్రజల సమస్యలు నాయకుల అధికారుల దృష్టికి తీసుకపోయి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. సీనియర్ నాయకులు 7 వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు కొంపల్లి బాల్ రాజ్ , సీనియర్ కాంగ్రెస్ నాయకులు బాల్ రెడ్డి లు నిర్మల రెడ్డి ని అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాళ్లు పి.రజిత,టి. ఉషా , ఎ, సరళ, జె .రాధ, బి,రజిత, సిహెచ్, శైలజ తదితరులు పాల్గొన్నారు.

# మాట నిలుపుకున్న నేత పరమేశ్వర్ రెడ్డి




**-పాత రామంతాపూర్ లో ని డాక్టర్ బి.ఆర్ .అంబెడ్కర్ కమ్యూనిటీ హాల్ అదనపు అంతస్తుకు రూ.36 లక్షల నిధులు మంజూరు**

రామంతపూర్, ఫిబ్రవరి 21 ( వాస్తవ తెలంగాణ ): ఎన్నికల సమయంలో ఇచ్చిన మాటను ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి నిలుపుకున్నారు.పాత రామంతాపూర్ లో కమ్యూనిటీ హాల్ 2వ అంతస్తు నిర్మాణానికి నిధులను మంజూరు చేయించారు. కమ్యూనిటీ హాల్ అంతస్తు నిర్మాణానికి మంజూరు అయిన రూ. 36 లక్షలకు సంబంధించిన అలాట్ మెంట్ కాపీలను పరమేశ్వర్ రెడ్డి కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు, కాలనీ వాసులకు అందజేశారు.రాష్ట్ర అభివృద్ధితోపాటు ఉప్పల్ నియోజకవర్గం అభివృద్ధి కోసం కృషి చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇదే తరహాలో నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలలో అభివృద్ధి పనులను చేపట్టేందుకు కృషి చేస్తున్నట్టుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో సుర్వి మురళి గౌడ్ ,వల్లపు శ్రీకాంత్ యాదవ్ ,సందీప్ ,అంబెడ్కర్ సంఘము అధ్యక్షులు ముత్యాల జంగయ్య ,వైస్ ప్రెసిడెంట్ ఆరూరి ఆనంద్ , గుండె బిక్షపతి ,ముత్యాల ప్రకాష్ , ముత్యాల కుమార్, ప్రధాన కార్యదర్శి చీమకండ్ల జంగయ్య , ట్రెజరరీ ముత్యాల బాబు రావు కమిటీ సలహాదారులు ఆరూరి ఈశ్వర్ ముత్యాల అంజయ్య , కమిటీ సభ్యులు ముత్యాల హరి దర్శన్, తాళ్లపాక కుమార్ ఊదరి శ్రీరామ్ యూత్ కమిటీ సభ్యులు ముత్యాల నరేష్ ,ముత్యాల ఐలేశ్వర్ ,ముత్యాల శ్రావణ్ కుమార్,ముత్యాల సాయినాథ్ లు పాల్గొన్నారు.

# హోటల్స్, టిఫిన్ సెంటర్లు, ఫుడ్ కోర్టులలో తనిఖీలు 29 డొమెస్టిక్ సిలిండర్లు స్వాధీనం





**-డొమెస్టిక్ సిలిండర్లు వాడితే చర్యలు తప్పవు**
**ఏ ఎస్ ఓ వి బాల రాజు**

ఉప్పల్ ఫిబ్రవరి 21 ( వాస్తవ తెలంగాణ ):పౌర సరఫరాల కమిషనర్ ఆదేశాల మేరకు ఉప్పల్, చిలుకా నగర్, విజయపురి కాలనీ, సరస్వతి కాలనీ, బీరప్ప గడ్డ తదితర ప్రాంతంలో ఉప్పల్ సర్కిల్ ఏఎస్ఓ వి. బాలరాజు ఆధ్వర్యంలో బుధవారం తనిఖీలు నిర్వహించి గృహ అవసరాలకు వినియోగించే సిలిండర్ లను వాణిజ్యపరంగా ఉపయోగిస్తున్నట్లు గుర్తించారు. వివిధ టిఫిన్ సెంటర్స్, ఛాయ్ హోటల్స్ , ఫుడ్ కోర్ట్స్ ల పై తనిఖీ చేసి 29 సిలిండర్లను స్వాధీనం చేసుకున్నారు. వాటిపై త్వరలో నివేదిక పంపిస్తామని ఏఎస్ఓ తెలిపారు. గృహ వినియోగాలకు వాడే సిలిండర్లను వాణిజ్య వ్యాపారాలకు వినియోగిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ తనిఖీలలో జూనియర్ అసిస్టెంట్స్ డి. కిరణ్ కుమార్, ఎం. దినేష్, కే. స్వప్న తదితరులు పాల్గొన్నారు.

# పేద కుటుంబానికి అండగా నిలిచిన ఉప్పల్ వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులు



ఉప్పల్, ఫిబ్రవరి 21 (వాస్తవ తెలంగాణ ): ఉప్పల్ టెన్త్ డివిజన్ వినాయక నగర్ హరిజన బస్తీలో వడ్డేపల్లి నరసింహ గత ఆదివారం చనిపోవడం జరిగింది. కుటుంబ పెద్ద చనిపోవడంతో నిరుపేదల కుటుంబ సభ్యులు తీవ్ర దుఃఖంతో బాధపడుతున్నారని తెలుసుకున్న ఉప్పల్ జిహెచ్ఎంసి వాకర్స్ అసోసియేషన్ బి టీం సభ్యులు అల్వాల నాగరాజు ముదిరాజ్, అన్య బాలకృష్ణ, గనేట్ ప్రకాష్, వెంకటేష్ బిల్డర్, శ్రీనివాస్, సురేష్, హౌసాపురం శ్రీనివాస్, పల్లెర్ల సతీష్ ల సహాయంతో నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో వినాయక నగర్ బస్తీ వాసులు పాల్గొన్నారు.

# చిప్పగిరి గోవిందన్నను ఆల్ తెలుగు ప్రజా పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా నియమించిన అధిష్టానం.



ఆలూరు ఫిబ్రవరి 21 వాస్తవ తెలంగాణ న్యూస్:ఆలూరు నియోజకవర్గం పరిధిలోని చిప్పగిరి మండల కేంద్రంలో నివాసముంటున్న చిప్పగిరి మాజీ సర్పంచ్ గోవిందన్న ఆల్ తెలుగు ప్రజా పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా నియమింపబడ్డారు. ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కటికల శివ భాగ్య రావు మాట్లాడుతూ ఆలూరు నియోజకవర్గంలో పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా నియమితులైన చిప్పగిరి మాజీ సర్పంచ్ గోవిందన్న ఆ పార్టీ కార్యక్రమాలను పరిశీలిస్తారని పార్టీ బలోపేతానికి కృషి చేస్తారని అదేవిధంగా తాలూకా ,మండల, గ్రామ కమిటీలు ఏర్పాటు చేసి రాబోవు సార్వత్రిక ఎన్నికలలో ఆల్ తెలుగు ప్రజా పార్టీ ప్రజల మన్నాను గైకొనే విధంగా ఆయన కృషి చేస్తారని అన్నారు. ముఖ్యంగా ప్రస్తుతం ఉన్న పార్టీలు తమ సొంత ప్రయోజనాల కోసమే ప్రజలను మోసం చేస్తూ తిరుగుతున్నారు, మా ఆల్ తెలుగు ప్రజా పార్టీ ప్రజల కోసమే పని చేస్తుంది పేద బడుగు బలహీన వర్గాల వారి కోసం నిరంతరం శ్రమిస్తూ వారి సమస్యలను పరిష్కరించడానికి ఆల్ తెలుగు ప్రజా పార్టీ కంకణం కట్టుకుంటుందని ఆయన అన్నారు. అనంతరం ఆల్ తెలుగు ప్రజా పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి చిప్పగిరి గోవిందన్న మాట్లాడుతూ తాను గతంలో తాలూకాదళిత సంఘం అధ్యక్షుడిగాను, ఆలూరు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ గాను, జిల్లా విద్యా కమిటీ మెంబర్ గాను, చిప్పగిరి జిల్లా పరిషత్ పాఠశాలకు ఎస్ఎంసి చైర్మన్ గా నాలుగు పర్యాయాలు పనిచేశానన్నారు. అంతేగాక చిప్పగిరి సర్పంచ్ గా1988 సంవత్సరం నుండి 2001 వరకు అనగా 14 సంవత్సరాలు చిప్పగిరి ప్రజలకు సేవ చేశానన్నారు. అదేవిధంగా 2004 లో ఆలూరు నుండి స్వతంత్ర అభ్యర్థిగా శాసనసభ ఎన్నికల్లో పోటీ చేశానన్నారు. మా సేవలను గుర్తించి ఆల్ తెలుగు ప్రజా పార్టీ వ్యవస్థాపకులు నాకు రాష్ట్ర సహాయ కార్యదర్శిగా అవకాశం కల్పించారు, వారు నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా నా సాయి శక్తుల కృషిచేసి పార్టీ బలోపేతం లో ఉండే విధంగా ముందుకు నడిపిస్తానని చెప్పి ఆయన అన్నారు. అదేవిధంగా త్వరలోనే గ్రామ, మండల, తాలూకా కమిటీలను వేసి ఆంధ్రప్రదేశ్ లో ఆల్ తెలుగు ప్రజా పార్టీకి గుర్తింపు వచ్చే విధంగా కృషి చేస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అనేకమంది కార్యకర్తలు నాయకులు అభిమానులు పాల్గొన్నారు

# ఆలూరులో పాత్రికేయులు కర్నూలు ఈనాడు కార్యాలయంపైన మద్దికెర ఆంధ్రజ్యోతి రిపోర్టర్ కె.వీరశేఖర్ పైన దాడికి పాల్పడిన వైసీపీ మూకలపై కేసు నమోదు చేసి తక్షణమే అరెస్టు చేయాలని విలేకరుల నిరసన.






ఆలూరు ఫిబ్రవరి 21 వాస్తవ తెలంగాణ న్యూస్ :ఆలూరు పట్టణంలోని అంబేద్కర్ కూడలిలో ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో అధ్యక్ష కార్యదర్శులు మరియు యూనియన్ నాయకులు విలేకరులు భారీ ఎత్తున రోడ్డు భవనాల అతిథి గృహం నుండి ర్యాలీగా బయలుదేరి అంబేద్కర్ కూడలి చేరుకొని గంట పాటు ఎక్కడి వాహనాలు అక్కడ స్తంభించే విధంగా ఈనాడు కార్యాలయం పై దాడి చేసిన వారిని మరియు మద్దికేర ఆంధ్రజ్యోతి రిపోర్టర్ పై దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలని నినాదాలు చేస్తూ వామపక్షాల మద్దతుతో భారీ ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపట్టారు. అనంతరం అక్కడ నుండి ర్యాలీగా బయలుదేరి తాసిల్దార్ కార్యాలయం చేరుకొని అక్కడ నిరసన తెలియజేస్తూ తహసిల్దార్ కార్యాలయంలో ఆర్ఐ బసవన్న గౌడ్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నాయకులు స్వరూప్ కుమార్, శ్రీధర్, చంద్రమోహన్, తాలూకా యూనియన్ అధ్యక్షులు సూరి, సహాయ కార్యదర్శి డేనియల్ మండల అధ్యక్షుడు వీరభద్ర, మరియు తోటి విలేకరుల అందరూ మాట్లాడుతూ ఈనాడు కార్యాలయం పైన, మద్దికేర జ్యోతి విలేఖరి పైన దాడి చేయడం అధికార పార్టీ తన చేతగానితనాన్ని చెప్పకనే చెప్పుకుంది అన్నారు. యదార్థాలను వార్త పేపర్ లో రాస్తే విలేకరులు చెడ్డవారు, అధికార పార్టీ వారు చేసే అక్రమాలను చూసి చూడనట్లు పోతే మంచివారా అనేవారన్నారు. ప్రజాస్వామ్యాన్ని మోసం చేస్తున్న వారు ఎవరైనా మా దృష్టికి అంతా ఒక్కటే మీరు ఎంత మాపై దాడులు చేస్తే అంత మేము మీ అవినీతిని బయటకు తీస్తాం మాతో పెట్టుకున్న ఏ ప్రభుత్వము మనుగడ సాగించలేదు జాగ్రత్త కార్యకర్తలు చేసే చిన్న చిన్న పొరపాటుకు ప్రభుత్వలే కూలిపోతున్నాయి. ఈ విషయాలను గమనించి అధికారపక్ష నాయకులు తమన అనుచరులను అదుపులో ఉంచుకొని ఇకనైనా పాత్రికేయులు పై దాడులు చేయకుండా అదుపులో ఉంచాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా వారి డిమాండ్లను ఈ విధంగా తెలియజేస్తూ కర్నూలు నగరంలోని నడిబొడ్డున రాజ్ థియేటర్ ఎదురుగా ఉన్న ఈనాడు ప్రాంతీయ కార్యాలయం పైన మంగళవారం వైసీపీ మూకలు మూకుమ్మడిగా దాడికి పాల్పడ్డారు. ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి జిందాబాద్.. రామోజీ రావు డౌన్ డౌన్.. అంటూ రెచ్చిపోయిన వైసీపీ శ్రేణులు ఆఫీసుపై రాళ్లు రువ్వి అద్దాలు పగులగొట్టారు. ఆఫీసులోకి చొరబడి విధ్వంసం సృష్టించాలనే ఉద్దేశంతో ఆఫీసు తలుపులు బద్దలు కొట్టేందుకు ప్రయత్నాలు చేశారు. దాదాపు గంట వరకు భయోత్పాద వాతావరణం సృష్టించారు. పత్తికొండ నియోజకవర్గం ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి మండల కేంద్రం మద్ధికెరలో పాల్గొన్న ఓ ప్రభుత్వ కార్యక్రమం కవరేజీకి వెళ్లిన మద్దికెర ఆంధ్రజ్యోతి రిపోర్టర్ కె. వీరశేఖర్ పైన వైసీపీ నాయకుడైన వీఆర్వో తమ్ముడు రంగస్వామి మరో ఐదారుగు కలసి మాకు వ్యతిరేకంగా వార్తలు రాస్తావా అంటూ నిలదీస్తూ అసభ్యకరమైన భాషాతో నానా బూతులు తిడుతూ చొక్కాపట్టుకొని చేతులతో కొట్టి దాడికి దిగారు. అక్కడే ఉన్న తోటి విలేకర్లు అడ్డుకొని వీరశేఖర్ ను రక్షించారు. మా డిమాండ్లు ఈనాడు కార్యాలయంపైన మద్దికెర ఆంధ్రజ్యోతి రిపోర్టర్ వీరశేఖర్ పైన దాడికి పాల్పడిన వైసీపీ కార్యకర్తలపై కేసులు నమోదు చేసి తక్షణమే అరెస్టు చేయాలి. రాష్ట్రంలో జర్నలిస్టులపై రోజు రోజుకు దాడులు పెరిగుతుండడం వల్ల దాడుల నియంత్రణ కోసం యాంటీ ఎటాక్ కమిటీ పునరుద్ధరించాలి.డాక్టర్స్ రక్షణ కల్పించేలా తీసుకొచ్చిన చట్టం తరహాలో జర్నలిస్టుల రక్షణకు ప్రత్యేక రక్షణ చట్టం తీసుకురావాలి. న్యాయబద్ధమైన మా డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి జర్నలిస్టులకు న్యాయం చేయాలని.. భవిషత్తులో ఇలాంటి దాడులు జరగకుండా చట్టబద్దంగా రక్షణ కల్పించాలని ఆంధ్ర ప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఏపీయూ డబ్ల్యూజే) కోరారు.

# ఘనంగా శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయం లో నూతన ద్వజ స్తంభ ప్రతిష్ట


తిరుమలగిరి టౌన్, ఫిబ్రవరి 21 (వాస్తవ తెలంగాణ న్యూస్) :తిర-ుమలగిరి పట్టణము లోని శ్రీ గోవింద క్షేత్రము లో వేంచేసి యున్న శ్రీ గోదా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో గురువారం నూతన ద్వజస్థంభ ప్రతిష్ట తో పాటు శ్రీ స్వామి వారి కళ్యాణానికి కన్నుల పండుగ గా నిర్వహించారు. ఈ కార్యక్రమము లో జిల్లా రైస్ మిల్లర్ల అసోసియేషన్ అధ్యక్షులు, ప్రతిష్ట కార్యక్రమ నిర్వాహకులు ఇమ్మడి సోమ నరసయ్య అన్ని తానై ఈ ప్రతిష్ట వేడుకలను వేద పండితుల మంత్రోచ్చారణలతో శాస్త్రోక్తంగా నిర్వహించారు. ప్రతిష్ట సందర్భంగా సేవాకాలం,వేద విన్నపాలు,కుంభారాధనలు, ప్రాణ ప్రతిష్ట హెూమం, పునర్వసు నక్షత్ర యుక్త మేష లగ్న పుష్కరాంశ సుముహూర్తమున యంత్ర ప్రతిష్ఠ, ద్వజస్తంభ ప్రతిష్టాపన,మహా పూర్ణాహుతి, దిష్టి కుంభం తో పాటు నివేదన, హారతి, మహాధాశ్విరచనం నిర్వహించారు. ఆనంతరం భక్తులకు అన్న ప్రసాదం నిర్వచించారు. ఈ కార్యక్రమములో ఇమ్మడి సంతోష్, శ్రు ంఖలా దేవి దంపతులు, ఇమ్మడి సామయ్య, గజ్జి ఉపేందర్ ,రాపాక



సోమేష్, తునికి పాటి రాంబాబు, గోట్టిపర్తి వెంకటేశ్వరరావు, కడియం రామచంద్రయ్య, మంద పద్మా రెడ్డి గుండా ఈశ్వరయ్య, ఎస్ నరసింహారెడ్డి, గజ్జల శేఖర్ ,ఎస్ ఆంజనేయులు, గుండా భాస్కర్, మంచినీళ్ళ మహేందర్ తదితరులు పాల్గొన్నారు.


# ఘనంగా శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయం లో నూతన ద్వజ స్తంభ ప్రతిష్ట

తిరుమలగిరి టౌన్, ఫిబ్రవరి 21 (వాస్తవ తెలంగాణ న్యూస్) :తిర-ుమలగిరి పట్టణము లోని శ్రీ గోవింద క్షేత్రము లో వేంచేసి యున్న శ్రీ గోదా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో గురువారం నూతన ద్వజస్థంభ ప్రతిష్ట తో పాటు శ్రీ స్వామి వారి కళ్యాణానికి కన్నుల పండుగ గా నిర్వహించారు. ఈ కార్యక్రమము లో జిల్లా రైస్ మిల్లర్ల అసోసియేషన్ అధ్యక్షులు, ప్రతిష్ట కార్యక్రమ నిర్వాహకులు ఇమ్మడి సోమ నరసయ్య అన్ని తానై ఈ ప్రతిష్ట వేడుకలను వేద పండితుల మంత్రోచ్చారణలతో శాస్త్రోక్తంగా నిర్వహించారు. ప్రతిష్ట సందర్భంగా సేవాకాలం,వేద విన్నపాలు,కుంభారాధనలు, ప్రాణ ప్రతిష్ట హెూమం, పునర్వసు నక్షత్ర యుక్త మేష లగ్న పుష్కరాంశ సుముహూర్తమున యంత్ర ప్రతిష్ఠ, ద్వజస్తంభ ప్రతిష్టాపన,మహా పూర్ణాహుతి, దిష్టి కుంభం తో పాటు నివేదన, హారతి, మహాధాశ్విరచనం నిర్వహించారు. ఆనంతరం భక్తులకు అన్న ప్రసాదం నిర్వచించారు. ఈ కార్యక్రమములో ఇమ్మడి సంతోష్, శ్రు ంఖలా దేవి దంపతులు, ఇమ్మడి సామయ్య, గజ్జి ఉపేందర్ ,రాపాక


సోమేష్, తునికి పాటి రాంబాబు, గోట్టిపర్తి వెంకటేశ్వరరావు, కడియం రామచంద్రయ్య, మంద పద్మా రెడ్డి గుండా ఈశ్వరయ్య, ఎస్ నరసింహారెడ్డి, గజ్జల శేఖర్ ,ఎస్ ఆంజనేయులు, గుండా భాస్కర్, మంచినీళ్ళ మహేందర్ తదితరులు పాల్గొన్నారు.


# పద్మశ్రీ అవార్డు గ్రహీత దాసరి కొండప్పకు భీష్మ ఇన్ ఫ్రా సంస్థ చేయూత





**జానపద కళలను కాపాడేందుకు కృషి: రాజ్ కుమార్ రెడ్డి**

హైదరాబాద్: ఫిబ్రవరి, 21, వాస్తవ తెలంగాణ న్యూస్:అంతరించిపోతున్న జానపద కళలను వెలికి తీసేందుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని భీష్మ ఇన్ ఫ్రా డెవలపర్స్ అధినేత కె.రాజ్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు. నారాయణపేట జిల్లా దామరగిద్ద మండలానికి చెందిన బుర్రవీణ కళాకారుడు దాసరి కొండప్పను కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ అవార్డుకు ఎంపిక చేసింది. విషయాన్ని తెలుసుకున్న భీష్మ ఇన్ ఫ్రా డెవలపర్స్ అధినేత రాజ్ కుమార్ రెడ్డి దాసరి కొండప్పను శాలువ, పుష్పగుచ్ఛాలతో సత్కరించి లక్ష రూపాయల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ మారుమూల గ్రామంలో నివసిస్తున్న దాసరి కొండప్పను గుర్తించి కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ అవార్డుకు ఎంపిక చేయడం అభినందనీయమని అన్నారు. తమ సంస్థ ఆధ్వర్యంలో ఇప్పటికే అనేక సేవా కార్యక్రమాలు చేపట్టామని, భవిష్యత్తులో కూడా మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. అనంతరం దాసరి కొండప్పను గ్రామస్థులు, పూర్వ విద్యార్థులు శాలువలతో ఘనంగా సన్మానించారు. అంతకుముందు రాజ్ కుమార్ రెడ్డిని గ్రామస్థులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు గవినుల్ల శ్రీనివాస్, భీమయ్య గౌడ్, శరన్ నాయక్, ఖాజా, బాలాజీ, నరసింహ, తిప్పన్న సుదర్శన్ రెడ్డి మధుసూదన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సంతోష్ హనుమంతు శివరాజ్, కవి, గాయకులు మహ్మద్ అజీజ్ పాష, సిబ్బంది శివాజీ, మహేష్, శివ, సూర్య తదితరులు పాల్గొన్నారు.


# పద్మశ్రీ అవార్డు గ్రహీత దాసరి కొండప్పకు భీష్మ ఇన్ ఫ్రా సంస్థ చేయూత

**జానపద కళలను కాపాడేందుకు కృషి: రాజ్ కుమార్ రెడ్డి**

హైదరాబాద్: ఫిబ్రవరి, 21, వాస్తవ తెలంగాణ న్యూస్:అంతరించిపోతున్న జానపద కళలను వెలికి తీసేందుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని భీష్మ ఇన్ ఫ్రా డెవలపర్స్ అధినేత కె.రాజ్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు. నారాయణపేట జిల్లా దామరగిద్ద మండలానికి చెందిన బుర్రవీణ కళాకారుడు దాసరి కొండప్పను కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ అవార్డుకు ఎంపిక చేసింది. విషయాన్ని తెలుసుకున్న భీష్మ ఇన్ ఫ్రా డెవలపర్స్ అధినేత రాజ్ కుమార్ రెడ్డి దాసరి కొండప్పను శాలువ, పుష్పగుచ్ఛాలతో సత్కరించి లక్ష రూపాయల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ మారుమూల గ్రామంలో నివసిస్తున్న దాసరి కొండప్పను గుర్తించి కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ అవార్డుకు ఎంపిక చేయడం అభినందనీయమని అన్నారు. తమ సంస్థ ఆధ్వర్యంలో ఇప్పటికే అనేక సేవా కార్యక్రమాలు చేపట్టామని, భవిష్యత్తులో కూడా మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని





తెలిపారు. అనంతరం దాసరి కొండప్పను గ్రామస్థులు, పూర్వ విద్యార్థులు శాలువలతో ఘనంగా సన్మానించారు. అంతకుముందు రాజ్ కుమార్ రెడ్డిని గ్రామస్థులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు గవినుల్ల శ్రీనివాస్, భీమయ్య గౌడ్, శరన్ నాయక్, ఖాజా, బాలాజీ, నరసింహ, తిప్పన్న సుదర్శన్ రెడ్డి మధుసూదన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సంతోష్ హనుమంతు శివరాజ్, కవి, గాయకులు మహ్మద్ అజీజ్ పాష, సిబ్బంది శివాజీ, మహేష్, శివ, సూర్య తదితరులు పాల్గొన్నారు.

# పద్మశ్రీ అవార్డు గ్రహీత దాసరి కొండప్పకు భీష్మ ఇన్ ఫ్రా సంస్థ చేయూత

**జానపద కళలను కాపాడేందుకు కృషి: రాజ్ కుమార్ రెడ్డి**

హైదరాబాద్: ఫిబ్రవరి, 21, వాస్తవ తెలంగాణ న్యూస్:అంతరించిపోతున్న జానపద కళలను వెలికి తీసేందుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని భీష్మ ఇన్ ఫ్రా డెవలపర్స్ అధినేత కె.రాజ్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు. నారాయణపేట జిల్లా దామరగిద్ద మండలానికి చెందిన బుర్రవీణ కళాకారుడు దాసరి కొండప్పను కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ అవార్డుకు ఎంపిక చేసింది. విషయాన్ని తెలుసుకున్న భీష్మ ఇన్ ఫ్రా డెవలపర్స్ అధినేత రాజ్ కుమార్ రెడ్డి దాసరి కొండప్పను శాలువ, పుష్పగుచ్ఛాలతో సత్కరించి లక్ష రూపాయల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ మారుమూల గ్రామంలో నివసిస్తున్న దాసరి కొండప్పను గుర్తించి కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ అవార్డుకు ఎంపిక చేయడం అభినందనీయమని అన్నారు. తమ సంస్థ ఆధ్వర్యంలో ఇప్పటికే అనేక సేవా కార్యక్రమాలు చేపట్టామని, భవిష్యత్తులో కూడా మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. అనంతరం దాసరి కొండప్పను గ్రామస్థులు, పూర్వ విద్యార్థులు శాలువలతో ఘనంగా సన్మానించారు. అంతకుముందు రాజ్ కుమార్ రెడ్డిని గ్రామస్థులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో







మాజీ సర్పంచులు గవినుల్ల శ్రీనివాస్, భీమయ్య గౌడ్, శరన్ నాయక్, ఖాజా, బాలాజీ, నరసింహ, తిప్పన్న సుదర్శన్ రెడ్డి మధుసూదన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సంతోష్ హనుమంతు శివరాజ్, కవి, గాయకులు మహ్మద్ అజీజ్ పాష, సిబ్బంది శివాజీ, మహేష్, శివ, సూర్య తదితరులు పాల్గొన్నారు.


# మరకత శ్రీ లక్ష్మి గణపతి స్వామివారికి 32 ఔషధీకృత ద్రవ్యాలతో విశేష అభిషేకములు

వాస్తవ తెలంగాణ న్యూస్/అల్వాల్, (జిహెచ్ఎంసి): మరకత శ్రీ లక్ష్మీ గణపతి దేవస్థానం కానాజిగూడ లో ప్రపంచంలో అరుదైన అత్యంత విశిష్టమైన మరకతముతో మరిచిన మరకత శ్రీ లక్ష్మి గణపతి స్వామి వారికి శుభ బుధవారం 32 ఔషధీకృత ద్రవ్యాలతో విశేష అభిషేకము, మోదకములు తేనెమల్లె తామర పుష్పాలతో లక్ష్మీ గణపతి మూల మంత్రము,శ్రీ మహాలక్ష్మి నిర్వహించిన ఆలయ నిర్వాహకులు.యధా ప్రకారం చిలకల గూడ చౌరస్తా, బంజారాహిల్స్ బసవతారక క్యాన్సర్ హాస్పిటల్ దగ్గర అన్నార్తులకు అన్న ప్రసాద వితరణ జరుగుతుందని తెలియజేశారు .ఆలయ అభివృద్ధికి,అన్న ప్రసాద విరాళాలు అందచేయవచ్చుని, ఆలయ కార్యాలయంలో సంప్రదించాలని భక్తులను కోరారు.ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.



# టిడిపి 20 కుటుంబాలు ఇన్చార్జి విరుపాక్షి సమక్షంలో వైసీపీ పార్టీలో చేరిక.





ఆలూరు ఫిబ్రవరి 21 వాస్తవ తెలంగాణ న్యూస్: ఆలూరు నియోజకవర్గం పరిధిలోని దేవనకొండ మండలం వరిముక్కల గ్రామానికి చెందిన 20 కుటుంబాలు టీడీపీ సీనియర్ నాయకులు ఆలూరు నియోజకవర్గ వైస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బుసినే విరుపాక్షి ఆధ్వర్యం లో వైస్సార్సీపీ లో చేరటం జరిగింది. జగనన్న పేద ప్రజలకు అందించే పథకాలే మేము పార్టీ మారడానికి ప్రధానం కారణం అంతే కాకుండా ఎల్లపుడూ ప్రజాక్షేత్రం లో ఉంటూ ప్రజల యొక్క కష్ట సుఖాలను తెలుసుకుంటూ వారికి పెద్దన్న గా ఉంటున్న విరూపాక్షి సేవాగునాన్ని చూసి పార్టీ లో చేరటం జరిగింది అని తెలియజేశారు.విరూపాక్షి మాట్లాడుతూ నేను ఎల్లప్పుడూ కార్యకర్తలకు, ప్రజలకు, నన్ను, నమ్మిన ప్రతి కార్యకర్తకు తోడుగా ఉంటానని అభిమానులకు, ఊరు లో సమస్యలు పరిష్కరిస్తామని బరోసా ఇచ్చారు. వైస్సార్సీపీ పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై టిడిపి పార్టీ నాయకులు విశ్రాంత ఎస్ ఐ లింగన్న ,వాల్మీకి తేజ,వాల్మీకి కృష్ణ, వాల్మీకి సత్యనారాయణ, వాల్మీకి వేణు, గోపాల్, బోయ కౌలుట్లయ్య, బోయ నారాయణ, బోయ శ్రీరాములు, బోయ బద్రి, బోయ మురళి, బోయ శివ కుమార్, బోయ మునెప్ప, తదితరులు ఆలూరు తాలూకా వైసీపీ ఇంచార్జ్ విరుపాక్షి సమక్షంలో వైఎస్ఆర్సిపి కండువా కప్పుకొని పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా గ్రామంలోని సమస్యలను పరిష్కరిస్తామని వైసిపి నాయకుడు విరుపాక్షి హామీ ఇవ్వడంతో ఆయన మా సమస్యలు పరిష్కరించగలడనే నమ్మకంతో మేము తెలుగుదేశం పార్టీని వీడి వైసీపీ పార్టీలో చేరుతున్నామని వారన్నారు. ఈ కార్యక్రమంలో భారీ ఎత్తున వైసీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# ఉదయగిరిలో తారు రోడ్డుకు ప్యాచ్ పనులు



ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి:మండల కేంద్రమైన ఉదయగిరిలోని వైఎస్ఆర్ విగ్రహము నుండి నెల్లూరు మార్గంలోని బీసీ కాలనీ వరకు దెబ్బతిన్న తారు రోడ్డు ప్యాచ్ పనులు మంగళవారం ప్రారంభించారు 2 లక్షల రూపాయలతో నిర్మించే ఈ పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని గుత్తేదారులకు సంబంధిత ఆర్ అండ్ బి అధికారులు ఆదేశించారు పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు

# పెనుగొండ వాసవి శాంతి ధామం లో ఈగా దయాకర్ గుప్త దంపతులకు సన్మానం

సూర్యాపేట టౌన్, ఫిబ్రవరి 21 (వాస్తవ తెలంగాణ న్యూస్) :పెనుగొండ లోని అఖిల భారత శ్రీ వాసవి మాత మందిరంలో టెంపుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించి నందుకు గాను సూర్యాపేట కు చెందిన శ్రీ వాసవిమాత సేవా సమితి వ్యవస్థాపకులు,అద్యక్షులు ఈగ దయాకర్ గుప్త ,విజయ లక్ష్మి దంపతులను మంగళ వారం ఘనంగా సన్మాని0చ్చారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పశ్చిమ గోదావరి జిల్లా పెనుగొండ శ్రీ వాసవి శాంతి ధామం దేవాలయం ఐదవ వార్శికోత్సవం సందర్బంగా 3 రోజులు జరిగిన నేషనల్ వాసవి టెంపుల్ మీట్ కార్యక్రమానికి దేవాలయం వారి ఆహ్వానం మేరకు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రముల లో గల పలు వాసవి దేవాలయాల్లో పూజలు అందుకుంటున్న 75 దేవాలయముల నుండి తీసుక వచ్చిన వాసవి మాత ఉత్సవ విగ్రహాలకు ఒకే వేదిక పై వేద పండితుల అధ్వర్యంలో అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారని అందుకు గాను కమిటీ అధ్వర్యంలో సన్మానం చేసినట్లు తెలిపారు.ఈగ దయాకర్ గుప్త గతం లో సూర్యాపేట లో ఇంటింట వాసవి మాత పారాయణం నిర్వహించుటకు తయారు చేయించిన ఉత్సవ విగ్రహం ను పెనుగొండ కు తీసుకొని వెళ్లి అక్కడ జరిగిన పూజ కార్యక్రమాలలో పాల్గొన్న సందర్భముగా వారు చేసిన సేవలకు గాను



సన్మానించారు.అంతే కాకుండా గతం లో రాష్ట్రం లో మొట్ట మొదటి సారిగా శ్రీ వాసవి మాత వైభవాన్ని ఇంటింటా ప్రచారం చేయడమే కాకుండా శ్రీ వాసవిమాత లిఖిత జప పుస్తకాలను ముద్రించి దేశ వ్యాప్తంగా పంపిణి చేశారు.అందుకు గాను ఘనంగా సన్మానించారు.ఈ నేషనల్ వాసవి టెంపుల్ మీట్ కార్యక్రమం లో భక్తులు దేశవ్యాప్తంగా పాల్గోన్నారు.దేశ ఆర్ధిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ సైతం వేడుకల్లో పాల్గొని అమ్మవారికి భక్తుల సహకారంతో తయారు చేయించిన 2 కిలోల బంగారు కిరటానికి ప్రత్యేక పూజలు నిర్వహించి అందజేశారు.

# ఘనంగా ప్రారంభమైన శ్రీ స్వామినారాయణ్ గురుకుల్ ఒలంపిక్స్

సూర్యాపేట టౌన్, ఫిబ్రవరి 21 (వాస్తవ తెలంగాణ న్యూస్) : చివేంల మండలం ఉండ్రుగొండ సమీపంలోని శ్రీ స్వామినారాయణ్ గురుకుల్ పాఠశాలలో గురుకుల్ ఒలంపిక్స్ ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పూజ్యపాద్ మంత్రస్వరూప్ దాస్ జి స్వామీజీ, ప్రముఖ వైద్య నిపుణులు గిరిధర్ రెడ్డి, పాఠశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్ ఆనంద్, డైరెక్టర్ హార్దిక్ గురుకుల్ క్రీడాజ్యోతిని వెలిగించి ఒలింపిక్స్ క్రీడలు ప్రారంభించినారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ముఖ్య అతిథులు, ప్రిన్సిపాల్ శ్రీనివాస్ ఆనంద్ గార్లు మాట్లాడుతూ ఒలింపిక్స్ క్రీడలు తేదీ:21/2/24 నుండి 24/2/24 వరకు వివిధ విభాగాల్లో వివిధ రకాలైనటువంటి క్రీడలు నిర్వహిస్తారని .పిల్లల జీవితంలో ఆటలుప్రధాన పాత్ర పోషిస్తాయని, క్రీడల వల్ల ఎన్నో లాభాలు ఉన్నాయి . ఆరోగ్యంగా పిల్లలు ఎదగాలని అనుకుంటే కచ్చితంగా పిల్లలకు క్రీడలు అలవాటు చేయాలి . క్రీడలు శారీరక మానసిక వికాసానికి దోహదపడతాయని తెలియజేశారు. ఈ ఒలింపిక్స్ క్రీడల్లో సూర్యాపేట పట్టణానికి చెందిన




వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు .

# వైసిపికి గుడ్ బై చెప్పిన వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి : రాజ్యసభ సభ్యత్వానికి కూడా.

నెల్లూరు(వాస్తవ తెలంగాణ బ్యూరో ఇంచార్జ్) :రాజ్యసభ సభ్యులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు జిల్లా అధ్యక్షులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆపార్టీకి షాకిచ్చారు. పార్టీలో తనకు ప్రాధాన్యం ఇవ్వడం లేదంటూ గత కొద్ది రోజులుగా అలకబూని అజ్ఞాతంలో ఉన్న వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి బుధవారం మధ్యాహ్నం నెల్లూరులోని వారి నివాసానికి చేరుకున్నారు. నెల్లూరు కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ తదితరులతో కలిసి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్ష పదవితో పాటూ ప్రాథమిక సభ్యత్వానికి కూడా రాజీనామా చేసినట్లు ప్రకటించారు. అలాగే రాజ్యసభ సభ్యత్వానికి కూడా రాజీనామా చేసినట్లు వెల్లడించారు. ఈ మేరకు రాజీనామా పత్రాలను విడుదల చేశారు. వ్యక్తిగత కారణాల వల్ల రాజీనామా చేస్తున్నానని, తక్షణం తన రాజీనామాను సిఎం జగన్ ఆమోదించాలని కోరారు. నెల్లూరు సిటీ అభ్యర్థి విషయంలో కనీసం తనకు సమాచారం కూడా లేకుండా ఖలీల్ అహ్మద్ ను ఎంపిక చేశారని ఇటీవల వేమిరెడ్డి అలకబూనారు. పార్టీలోని పెద్దలు ఆయన్ను వారించినప్పటికీ వేమిరెడ్డి ససేమిరా అన్నారు. తాజాగా వైసిపికి రాజీనామా చేశారు. జిల్లా వైసీపిలో వేమిరెడ్డి రాజీనామా పెద్ద కుదుపే అని చెప్పుకోవచ్చు. అయితే ఆయన ఏ పార్టీలో చేరుతారనే దానిపై స్పష్టత ఇవ్వలేదు. తెలుగుదేశం పార్టీలో చేరుతారని ప్రచారం జరుగుతుంది. టిడిపి నుండి నెల్లూరు ఎంపి అభ్యర్థిగా బరిలో దిగే అవకాశం ఉంది.





VEMIREDDY PRABHAKAR REDDY
Member of Parliament (Rajya Sabha) &
President,
Y.S.R. Congress Party,
SPS Nellore District.

Y.S.R. Congress Party
Sri Potti Sriramulu Nellore District.

Plot No.558, 5th Cross,
Kings Court Avenue, Magunta Layout,
Nellore - 524 003, SPS Nellore District
Ph : 0861-2354499
email : vpofficenellore@gmail.com

తేది : 21-02-2024,
నెల్లూరు.

శ్రీ వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి గారికి,
గౌll ముఖ్యమంత్రివర్యులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మరియు
వై.ఎస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు,
తాడేపల్లి, గుంటూరు జిల్లా.

www.clockofnellore.com

ఆర్యా,

నేను, నా వ్యక్తిగత కారణాల వలన శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, వై.ఎస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ జిల్లా పార్టీ అధ్యక్ష పదవికి మరియు వై.ఎస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ ప్రాదమిక సభ్యత్వానికి రాజీనామా చేయుచున్నాను. నా రాజీనామాను తక్షణమే ఆమోదించవలసినదిగా కోరుచున్నాను.

ఈ సందర్భంగా మీరు నాకు పార్టీలో అందజేసిన సహకారానికి నా ధన్యవాదములు తెలియజేస్తున్నాను.

భవదీయ,
V Prabhakar
(వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి)

# శుక్రవారం ఆల్ కైర్ ఫంక్షన్ హాల్ లో తెలుగుదేశం పార్టీ విస్తృతస్థాయి సమావేశం

ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి :మండల కేంద్రమైన ఉదయగిరిలోని ఆల్ ఖైర్ ఫంక్షన్ హాల్ నందు శుక్రవారం తెలుగు దేశం పార్టీ విసతృతస్థాయి సమావేశంనిర్వహిస్తారని అన్నారు ఉదయగిరి పట్టణంలోని ఆల్ కేర్ ఫంక్షన్ హాల్ నందు మాజీ శా- ససనసభ్యులు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ శ్రీ బొల్లినేని వెంకట రామారావు అధ్యక్షతన నియోజకవర్గ విస్తృస్థాయి సమావేశం జరుగును. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే కంభం విజయ రామి రెడ్డి మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ చెంచల్ బాబు యాదవ్ పరిశీలకులు వికాస్ హరికృష్ణ పాల్గొంటారు. కావున మండల పార్టీ అధ్యక్షులు క్లస్టర్ ఇంచార్జిలు, యూనిట్ ఇన్చార్జిలు, బూత్ ఇన్చార్జిలు, గ్రామ పార్టీ అధ్యక్షులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొనవలసిందిగా ఉదయగిరి తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ చింత-నబోయిన బయన్న యాదవ్ కోరడమైనది.



# ఘనంగా మేక పాటి గౌతం రెడ్డి రెండవ వర్ధంతి సంస్మరణ సభ





### భారీగా హాజరైన మేకపాటి గౌతం రెడ్డి అభిమానులు

ఆత్మకురు(వాస్తవ తెలంగాణ ప్రతినిధి) :ఆత్మకూరు నియోజక వర్గం మాజీ ఎమ్మెల్యే దివంగత మంత్రి మేకపాటి గౌతం రెడ్డి మరణించి నేటితో రెండు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఉదయగిరి లోని మేకపాటి అగ్రికల్చర్ కాలేజీ గ్రౌండ్ లో గౌతం రెడ్డి సంస్మరణ సభ,ఈ కార్యక్రమం లో గౌతం రెడ్డి తల్లి,తండ్రులు రాజమోహన్ రెడ్డి, మణిమంజరి భార్య శ్రీ కీర్తి, సోదరుడు విక్రం రెడ్డి, రాజగోపాల్ రెడ్డి ఇతర కుటుంబ సభ్యులు,అనేక మంది అభిమానులు స్థానిక ప్రజలు పాల్గొన్నారు, ఈ సందర్భంగా గౌతం రెడ్డి కి శ్రద్ధాంజలి ఘటించిన తర్వాత భక్తి ప్రముఖ ఆధ్యాత్మిక గురువు డాక్టర్ శర్మ చే ప్రవచనాలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు



# గ్రామాల్లో పారిశుధ్యం అధ్వాన్నం..

# అటకెక్కిన స్వచ్ఛసంకల్పం.





మర్రిపాడు( ప్రభాకర్ మేకల//వాస్తవ తెలంగాణ బ్యూరో ఇంచార్జ్) :మర్రిపాడు మండలకేంద్ర పరిదిలోని గ్రామాల్లో స్వచ్ఛ సంకల్పం కార్యక్రమం అటకెక్కింది. గ్రామాలను పరిశుభ్రంగా తీర్చిదిద్దేందుకు జగనన్న స్వచ్ఛసంకల్పం కార్యక్రమంలో భాగంగా మర్రిపాడు మండల పరిధిలోని పంచాయితీలకు రెండు సంవత్సరాల క్రితం వివిధ రకాల పరికరాలను అందజేసారు అలాగే వాటిని వినియోగించే విధానంపై శిక్షణ కూడా ఇచ్చారు ప్రస్తుతం ఆ పరికరాలు అన్ని మూలకు చేరి నిరుపయోగంగా దర్శనమిస్తున్నాయి మండల కేంద్రానికి ఇచ్చిన స్వచ్ఛసంకల్పం వాహనం ,అలాగే మూడు చక్రాల వాహనాలుమూలన పడ్డాయి ఎంపిడిఓ కార్యాలయంలో స్వేద తీర-ంతూ తృప్పు పట్టే స్థితికి చేరాయి. గ్రామాల్లో పారిశుధ్యం అధ్వాన్నంగా ఉండడంతో పాటు పరిసరాలు అపరిశుభ్రతతో గ్రామాలు దోమల నిలయాలుగా మారాయి వాటి నివారణకు ఫాగింగ్ యంత్రాల ద్వారా చర్యలు చేపట్టాల్సిన అధికారులు పట్టించుకోక పోవడంతో గ్రామీణ ప్రాంత ప్రజలు ఇబ్బంది పడాల్సి వస్తుంది గ్రామాల్లో దోమల బెడద నివారించడంతో పాటు ప్రభుత్వం సరఫరా చేసిన ఫాగింగ్ యంత్రాలు సచివాలయాలలో మూలన పడ్డాయి పారిశుధ్య పనులు చేపట్టకపోవడంతో మండల గ్రామాల్లో అపరిశుభ్రత పరిస్తితులు నెలకొన్నాయి కొన్ని గ్రామాల్లో సి.సి రోడ్లు నిర్మించిన కాలువలు నిర్మించక పోవడం వల్ల రోడ్ల పై మురుగు రోజులు తరబడి నిల్వ ఉండడం చెత్తాచెదారం పేరుకుపోయి దోమలకు అవాసాలుగా గ్రామాలు మారాయి. గ్రామాల్లో ఫాగింగ్ యంత్రాలు ఉపయోగిస్తే దోమల బెడద తగ్గుతుందన్న ప్రభుత్వం ఆలోచనను అధికారులు నీరుగారుస్తున్నారు అయితే ఒక్క సారి ఫాగింగ్ చేయాలంటే వేలాది రూ-పాయలు ఖర్చు చేయాలి పంచాయతీలకు నిదులు లేక ఈ యంత్రాల నిర్వహన అదనపు భారంగా మారింది ఫాగింగ్ ప్రక్రియ చేపట్టలేకపోతున్నామని మండల పరిధిలో గల గ్రామ సర్పంచులు కార్యదర్శులు అంటున్నారని గ్రామస్తులు వినికిడి.పంచాయతీల్లో జరుగుతున్న పనులను పర్యవేక్షించాల్సిన ఎంపిడిఓ ,ఈఓపిఆర్డీ లు ఆ దిశగా దృష్టి సారించడంలో పూర్తి స్థాయిలో విఫలం చెందుతున్నారన్న విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి ఇప్పటికైనా జిల్లా పంచాయితీ అధికారి స్పందించి స్వచ్ఛసంకల్పం కార్యక్రమం పై దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అది ఎంతవరకు నెరవేరస్తారో చూడాలి మరి.

# ఆత్మకూరు నియోజకవర్గానికి సంబంధించి ఈవీఎంల గదులను పరిశీలించిన కలెక్టర్ ఎం .హరి నారాయణన్



నెల్లూరు ఫిబ్రవరి 21 (వాస్తవ తెలంగాణ బ్యూరో ఇంచార్జ్): త్వరలో జరగనున్న అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికలకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పటిష్టంగా చేయాలని కలెక్టర్ ఎం .హరి నారాయణన్ సంబంధిత అధికారులకు సూచించారు. బుధవారం ఆత్మకూరు నియోజకవర్గానికి సంబంధించి ఈవీఎంలను భద్రపరచడం ,ఈవీఎంల ర్యాండమైజేషన్, డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాల కోసం ఆంధ్ర ఇంజనీరింగ్ కళాశాలలోని గదులను కలెక్టర్ పరిశీలించారు. నిబంధనలకు అనుగుణంగా కళాశాలలో అనువుగా ఉండే గదులను ఈ వి ఎం ల భద్రత, స్ట్రాంగ్ రూముల కోసం ఎంపిక చేయాలన్నారు.అనంతరం ఆత్మకూరు నియోజక వర్గం రిటర్నింగ్ అధికారి కార్యాలయం కోసం మున్సిపాలిటీ కార్యాలయంలో నామినేషన్ల స్వీకరణ,స్క్రూటీని, అభ్యర్థులు వేచి ఉండే హాలు గదులను పరిశీలించారు. తొలుత ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఎన్నికల అధికారుల శిక్షణ కోసం గదులను పరిశీలించారు. ఆత్మకూరు తాసిల్దార్ కార్యాలయం శిధిలావస్థలో వుండటంతో మరొక భవనం లోకి మార్చాలని తాసిల్దార్ కు సూచించారు.కలెక్టర్ వెంట ఆత్మకూరు రిటర్నింగ్ అధికారి మధులత, కమిషనర్ ఫజులుల్లా, రెవెన్యూ అధికారులు ఉన్నారు. కోవూరులో ఎన్నికల ఏర్పాట్లు పరిశీలన .కోవూరు అసెంబ్లీ నియోజకవర్గానికి ఎన్నికల ప్రక్రియ నిర్వహణ కోసం గంగవరంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలను,కోవూరు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల,తహసిల్దార్ కార్యాలయం, ఎంపిడిఓ కార్యాలయాలను కలెక్టర్ హరి నారాయణన్ జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ సందర్శించారు. పోలింగ్ సిబ్బందికి శిక్షణ కోసం అవసరమైన గదులను సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. అనంతరం వెంకటేశ్వరపురం సమీపంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్, ఈవీఎంల స్ట్రాంగ్ రూముల కోసం గదులను కలెక్టర్ పరిశీలించి పలు సూచనలు చేశారు. కోవూరు రిటర్నింగ్ అధికారి కార్యాలయం ఏర్పాటుకు కోవూరు తాసిల్దార్ కార్యాలయం ను నామినేషన్ల స్క్రూటీని కోసం ఎంపిడిఓ సమావేశపు హాల్ ను కలెక్టర్ పరిశీలించారు.అనువుగా ఉండే భవనాలను ఎంపిక చేసుకోవాలన్నారు.కలెక్టర్ వెంట రిటర్నింగ్ అధికారి ఆదర్శ రాజేంద్రన్, ఈఆర్వో ఎం శ్రీనివాసులు, తాసిల్దార్ విజయశ్రీ, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

# సీసీ కెమెరాల పాత్ర కీలకం రాజేంద్రనగర్ డిసిపి శ్రీనివాస్

శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్:నేరాలు నియంత్రించడంలో సీసీ కెమెరాల పాత్ర కీలకమని రాజేంద్రనగర్ డిసిపి శ్రీనివాస్ అన్నారు. బుధవారం శంకర్పల్లి పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన 106 సీసీ కెమెరాల కమాండింగ్ కంట్రోల్ సెంటర్ ని డీసీపీ పరిశీలించి సిబ్బందిని అభినందించారు. వ్యాపారస్తులు ప్రతి ఒక్కరూ సీసీ కెమెరాను ఏర్పాటు చేసుకోవాలని డిసిపి సూచించారు. సిఐ వినాయక రెడ్డి, డిఐ నాగరాజు, ఎస్సై సంతోష్ రెడ్డి, ఉన్నారు.



# భక్తులకు అనుగుణంగా ఆర్టీసీ బస్సులు హుస్నాబాద్ డిపో మేనేజర్ వెంకటేశ్వర్లు

వాస్తవ తెలంగాణ రిపోర్టర్ :తెలంగాణ కుంభమేళగా మేడారం సమ్మక్క సారక్క జాతరలో పాల్గొని భక్తులకు సందర్శనకు కోసం తెలంగాణ రోడ్డు రవాణా సంస్థ ఆధ్వర్యంలో హుస్నాబాద్ మండల పరిధిలోని పలు గ్రామాల్లో ఉన్న భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలవకుండా ప్రత్యేక బస్సులు నడుపుతున్నామని హుస్నాబాద్ డిపో మేనేజర్ వెంకటేశ్వర్లు తెలిపారు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు అందుబాటులో ఆర్టిసి బుద్ధి ఉంది నిరంతరం పనిచేయడం జరుగుతుందన్నారు ఇప్పటికే బస్టాండ్లో భక్తుల కోసం తాత్కాలికంగా మరుగుదొడ్లతో పాటు మరిన్ని సౌకర్యాలను ఏర్పాటు చేయడం జరిగిందని ఆర్టీసీ బస్సులో మేడారానికి వెళ్లి భక్తులకు బస-స్సులో సరిపడా చేసే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు భక్తులు ఎలాంటి ఆందోళన చెందకుండా ఆర్టీసీ బస్సులోనే మహిళలకు ప్రభుత్వం కల్పిస్తున్న ఉచిత ప్రయాణంతో పాటు మగవారి ని 350 రూపాయలు తీసుకోవడం జరుగుతుందని ప్రైవేట్ వాహనంలో వెళ్లి ఇబ్బందులకు గురికా వద్దని ఆర్టీసీ బస్సులో నేరుగా మేడారం లోని సమ్మక్క సారక్క దేవతల గద్దె వరకు వెళ్లడం జరుగుతుందని ఇలాంటి సౌకర్యాలు భక్తులు చేసుకోగలరని కోరారు




# కష్టానికి గుర్తింపు దక్కేనా

నేలకొండపల్లి మార్కెట్ కమిటి చైర్మన్ రేసులో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు నాయకన్ గూడెం, గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు,ఇద్దరు మంత్రుల ముఖ్య అనుచరుడైన మారోజు భీష్మ చారి, అటు రాజకీయాలలో ఇటు పలు సామాజిక కార్యక్రమాల్లో ముందుండే వ్యక్తి, మొన్న వెలువడిన మార్కెట్ రిజర్వేషన్ల ప్రకారం నేలకొండపల్లి మార్కెట్ %దీజ% జనరల్ కావడం జరిగింది, ఈ పదవిని బీసీ సామాజికవర్గానికి చెందిన మారోజు భీష్మ చారి,గారికి కేటాయించాలని , రైతులు,యువత ,ప్రజలు కోరుతున్నారు, అందరి వాడుగా ఉండటం, రాజకీయంగా అందరిని కలుపుకొని పోవడం కలిసొచ్చే అంశాలు.రాజకీయంగా నిత్యం ప్రజల శ్రేయస్సు కోసం పాల్పడే వ్యక్తికి పదవి ఇవ్వడం ద్వారా పార్టీ ముందుకు వెళ్తుందని భావిస్తున్నారు, ఇద్ధరి మంత్రుల ఆశీస్సులతో త్వరలోనే పదవిని చేపడుతామని నియోజకవర్గ ప్రజలు చర్చించుకుంటున్నారు.దానికి మంత్రులు సైతం లైన్ క్లియర్ చేసినట్టు సమాచారం,కొద్ది రోజుల్లోనే అధికారికంగా వెలువడే అవకాశం



# ప్రభుత్వ సాంఘీక సంక్షేమ కళాశాల బాలికల వసతి గృహం ప్రారంభం.

కామవరపుకోట వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి : రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధికి ఎంతగానో కృషిచేస్తున్నట్లు ఏలూరు పార్లమెంట్ సభ్యులు కోటగిరి.శ్రీధర్ తెలిపారు. బుధవారం జంగారెడ్డిగూడెం కామవరపుకోట మోడల్ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో సాంఘీక సంక్షేమ శాఖ మరియు కాలేజియేట్ ఎడ్యుకేషన్ తో నిర్మించిన ప్రభుత్వ సాంఘీక సంక్షేమ కళాశాల బాలికల నూతన వసతి గృహాన్ని ఏలూరు పార్లమెంట్ సభ్యులు కోటగిరి. శ్రీధర్, జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పార్లమెంట్ సభ్యులు విద్యార్థులనుద్ధేశించి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నాడు-నేడు పథకం ద్వారా పాఠశాలల అభివృద్ధితోపాటు విద్యాభివృద్ధికి ఎంతగానో కృషిచేసిందని తెలిపారు. ప్రతి తల్లిదండ్రులు వారి వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి ఉచిత విద్యాభోదనలు పొందవచ్చున్నారు. జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ పాఠశాలకు ప్రహరీగోడ ఏర్పాటు చేయడానికి ఎంపి నిధుల నుంచి రూ. 10 లక్షలు మంజూరుచేస్తారని తద్వారా ప్రహరీగోడను నిర్మించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం విద్యకు కల్పిస్తున్న అనేక సౌకర్యాలను దృష్టిలో పెట్టుకొని విద్యార్థులకు నాణ్యతగల విద్యను , భోజన వసతులు కల్పించాలని అన్నారు,ఈ కార్యక్రమానికి ముందు ఎంపి కోటగిరి శ్రీధర్, జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ కలిసి హాస్టల్ గదులను ఏర్పాటు చేసిన పర్నిచర్ ను పరిశీలించారు. అలాగే విద్యార్థులతో ముఖా ముఖీగా మాట్లాడారు. కార్యక్రమంలో సోషల్ వెల్ఫేర్ జెడి భానుప్రకాష్, కళాశాల ప్రిన్సిపాల్ డా. విజయబాబు, వార్డెన్ అంజనా, స్థానిక ప్రముఖులు విజయరాజు, సంబంధిత అధికారులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.



# పోలియో చుక్కలు వేయించాలి

**-గోవింద్ పేట్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ మానస**

ఆర్మూర్ ఫిబ్రవరి 21, వాస్తవ తెలంగాణ న్యూస్ :పోలియో చుక్కలు వేయించారని గోవింద్ పెట్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ మానస సూచించారు. బుధవారం పెర్కిట్ మామిడిపల్లి గోవింద్ పెట్ ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాలలో జరిగినటువంటి వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని ఆమె పరిశీలించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మార్చ్ 3,,4,5 తారీకులలో జరిగేటటువంటి పల్స్ పోలియో కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని 0 నుండి 5 సంవత్సరాల లోపు పిల్లలకు పోలియో చుక్కలు తప్పకుండా అందించాలని సూచించారు. దీనివల్ల అవిటితనం రాకుండా కాపాడుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్తలు జక్కుల మోహన్, శ్యామల, ఎస్తేరు రాణి, గణేష్,



అరుణ కవిత, విజయ ఆశా కార్యకర్తలు గర్భిణీ స్త్రీలు బాలింతలు తదితరులు పాల్గొన్నారు

# మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన జర్నలిస్టులు

ఆర్మూర్ ఫిబ్రవరి 21 వాస్తవ తెలంగాణ న్యూస్: ఆర్మూర్ పట్టణానికి నూతనంగా వచ్చిన మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ జి. వివేకానంద్ రెడ్డిని బుధవారం రోజున జర్నలిస్టులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా వివేకానంద్ రెడ్డి మాట్లాడుతూ ఎవరు కూడా డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపవద్దని, టూ వీలర్ నడిపే వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ను ధరించి వాహనాలు నడిపించవలెనని, వాహనాలకు సంబంధించిన అన్ని ధృవపత్రాలను వెంట ఉంచుకోవాలని వారు తెలిపారు. ప్రమాదాలను తగ్గించాలనే లక్ష్యంతో తాము పని చేస్తామనీ, తనిఖీలతో పాటు ప్రజలకు అవగాహన సదస్సును కూడా నిర్వహిస్తామని తెలిపారు. ఆర్మూర్ డివిజన్ పరిధిలో ఆర్టిఐ కి సొంత భవనం లేనందున అధికారులతో మాట్లాడి



వీలైనంత తొందరగా సొంత భవన నిర్మాణాన్ని పూర్తి చేసేలా చూస్తానని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో జర్నలిస్టులో సుంకరి గంగా మోహన్, ముఖేష్ ,లిక్కి శ్రావణ్ కుమార్ పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుడా రాక్షసుడా మార్కుల పేరుతో విద్యార్థులను హింస పెడుతున్న ఉపాధ్యాయుడు

కూసుమంచి వాస్తవ తెలంగాణ: పత్రికప్రకటన ఉపాధ్యాయుడా రాక్షసుడా...? మార్కుల పేరుతో విద్యార్థులను కొట్టిన ఉపాధ్యాయుడు పై చర్యలు తీసుకోవాలి పి.డి. ఎస్. యూ ఖమ్మం జిల్లా కార్యదర్శి వెంకటేష్. విద్యార్థులను చితకబాదిన తెలుగు ఉపాధ్యాయుడు తగ్గిన ఒక్కో మార్కుకు ఒక్కో దెబ్బ అంటూ విద్యార్థుల పై దాడి చేసిన ఉపాధ్యాయుడు పై చర్య తీసుకోవాలని పి. డి. ఎస్. యూ ఖమ్మం జిల్లా కార్యదర్శి వెంకటేష్ స్థానిక నగర కమిటీ సమావేశం లో పాల్గోని ఉపాధ్యాయులపై మరియు జిల్లా అధికారుల పై వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేష్ మాట్లాడుతూ.10వ తరగతి చదువుతున్న విద్యార్థులను పాఠశాల గదిలోకి బంధించి గదికి బేడం వేసి చేతి కర్రతో పెళ్తులతో విచక్షణరహితంగా దాడికి పాల్పడ్డాడిన సంఘటన మంగళవారం రాత్రి చోటుచేసుకుందిని ఘటన పై పి డి ఎస్ యూ ఖమ్మం జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నాం అన్నారు. ట్రైబల్ వెల్ఫేర్ గురుకుల లో విద్యార్థులకు తెలుగు పాఠం బోధిస్తున్న ఉపాధ్యాయుడు.. తెలుగు సబ్జెక్టులో 100కు 51 నుంచి 71 మార్కులు వచ్చిన సరే తగ్గిన మార్కుకో దెబ్బ చొప్పున 20 మంది విద్యార్థులను తీవ్రంగా కర్రలు బెల్టతో కొట్టారని. ఉపాధ్యాయుడు కొట్టిన దెబ్బలకు తట్టు కోలేక విద్యార్థులు హాస్టల్ ఆవరణను వదిలి బయటకు



పరు గులు తీయడం వాలన విద్యార్థులకు చేతులు కాళ్ళకు గాయాలపాలయ్యారన్నారు. కావున తక్షణమే విద్యార్థులను కొట్టిన ఉపాధ్యాయుడిపై చర్యలు తీసుకోవాలని మరియు ఇలాంటి ఘటనలు మరలా జరగకుండా ట్రైబల్ వెల్ఫేర్ జిల్లా అధికారులు మరియు కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు శ్రీకాంత్ , పృథ్వి, విష్ణు , నాగుల్ మీరా, వాసు, తదితరులు పాల్గొన్నారు. విప్లవ అభినందనలతో పి డి ఎస్ యు ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేష్ . ఫోన్ నెంబర్ 7396695586 .

# హత్తి బెళగల్ పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి సెపక్ తక్రా పోటీలకు ఎంపిక.



ఆలూరు ఫిబ్రవరి 21 వాస్తవ తెలంగాణ న్యూస్: ఆలూరు మండలం పరిధిలోని హత్తి బెలగల్ పాఠశాలకు చెందిన విద్యార్థులు ఈనెల 18వ తారీకు కర్నూల్ లో జరిగిన సెపక్తక్రా ఎంపిక పోటీల్లో హతి బెలగల్ పాఠశాల తరపున 8 మంది విద్యార్థులు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు శివప్రసాద్ తెలిపారు, అదేవిధంగా ఈనెల 24, 25వ తారీకు నెల్లూరు జిల్లాలో రాష్ట్రస్థాయిలో సెపక్తక్రా పోటీలకు ఎంపికైన విద్యార్థులు సబ్ జూనియర్ విభాగంలో పి రియాజ్, కే వరుణ్ కుమార్, పి శసు, బాలికల విభాగంలో కే మానస, ఎం హలేమ, పి నూర్జహాన్, ఎం దాదాబి, పి రజియా భాను, ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు శివప్రసాద్, ఉపాధ్యాయులు కాసిం, బసవరాజు, శంకరయ్య, చంద్రశేఖర్ నాయుడు, అబ్దుల్ సలాం, వేదవతి, నరహరి, వ్యాయామ ఉపాధ్యాయుడు చిన్నబాబు అభినందించారు

# రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి అడుగుజాడల్లో మేము సైతం

## -కేతంరెడ్డి వినోద్ రెడ్డి.



నెల్లూరు(వాస్తవ తెలంగాణ బ్యూరో ఇంచార్జ్) :నెల్లూరు జిల్లాలో పేదల పాలిట ప్రత్యక్ష దైవం, ఉచిత విద్య, ఉచిత వైద్యం, ఉచిత వాటర్ ప్లాంట్లు వంటి సేవా కార్యక్రమాలతో, మతాలకు అతీతంగా ఆధ్యాత్మిక కార్యక్రమాలతో నిరంతరం పేదల అభ్యున్నతికి, నెల్లూరు అభివృద్ధికి పాటు పడే మా పెద్దాయన వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారు నేడు రాజ్యసభ సభ్యత్వానికి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా ప్రకటించిన నేపథ్యంలో పార్టీలకు అతీతంగా యావత్ జిల్లా ప్రజానీకం ఆయన వెంట నడిచేందుకు సిద్ధమయ్యారు. ఇటువంటి మహోన్నతుని అడుగుజాడల్లో మేము సైతం...అంటూ కేతంరెడ్డి వినోద్ రెడ్డి విశ్వాసం వ్యక్తం చేశారు.

# జేవియర్ కళాశాల ఫేర్వెల్ డే

కూసుమంచి వాస్తవ తెలంగాణ: కూసుమంచి మండల కేంద్రంలోని జేవియర్ కళాశాల యందు ఫేర్వెల్ డే నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి కళాశాల అధిపతి రమేష్ సార్ ఎంపీటీసీ మాదాసు ఉపేందర్ శేఖర్ రెడ్డి కళాశాల స్థాపించిన ఎప్పటి నుంచి దినదినాభివృద్ధి చెందు విద్యార్థుల అభివృద్ధికి బాటలు వేయించు ఎన్నో ఆటుపోటుని ఎదుర్కొనుచు కళాశాలను కొనసాగిస్తున్నారు ఈ కళాశాలలో చదువుకున్న విద్యార్థులు ఎన్నో ఉన్నతమైన స్థానాల్లో ఉన్నారని ప్రతినిత్యం కళాశాల అభివృద్ధికి విద్యార్థుల భవిష్యత్తు దృష్టిలో పెట్టుకొని కళాశాల నడిపిస్తున్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో



కళాశాల ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# విప్లవ పార్టీల ఐక్యత మా ధ్యేయము

కూసుమంచి వాస్తవ తెలంగాణ: పిండిప్రోలు విప్లవ పార్టీల ఐక్యతే మా ధ్యేయం . మాస్ లైన్ ప్రజా పందా నాయకులు. కెచ్చేల రంగారెడ్డి. కే.జీ రామచందర్ 2024 మార్చి 3, 4,5 ఖమ్మంలో జరుగు సిపి ఐ ఎంఎల్ మాస్ లైన్ యూనిటీ మహాసభలను జయప్రదం చేయాలని పిండిప్రోలు గ్రామంలో విలేకరుల సమావేశంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా రాష్ట్ర సెక్రటేరియట్ సభ్యులు కే.జీ రామచందర్ మాట్లాడుతూ దొరల, జమిందారుల దోపిడీ, దౌర్జన్యాలపై తిరగబడి, రజాకార్లను తరిమికొట్టిన తెలంగాణ సాయుధ పోరాటంలో అసువులు బాసిన అమరవీరుల కన్నా జీవగడ్డ, ఎన్నో ప్రగతిశీల అభ్యుదయ, విప్లవోద్యమాల పురిటి గడ్డ సాహితీ సాంస్కృతిక విభిన్న ధారల ప్రవహించిన ప్రాంతం. ఎందరో మహానుభావులు మేధో సంపన్నులు ఉద్భవించిన కర్మభూమి సింగరేణి నల్ల బంగారం బంగారు పంటల వరి. తెల్ల బంగారం పత్తిలాంటి ఎర్ర బంగారం మిర్చిలను పండించే కర్షకులు చెమట చిందించే శ్రమజీవులైన కార్మికుల గన్నేనెల ఖమ్మం జిల్లా అని అలాంటి ఖమ్మం జిల్లాలో మూడు విప్లవ పార్టీల వెళ్లిన మహాసభలు జరపటం ఎంతో స్ఫూర్తిదాయకమని అన్నారు. సిపిఐ ఎంఎల్ ప్రజాపందా, పిసిసి సిపిఎంఎల్, సిపిఎంఎల్ఆర్ఐ పార్టీలు ఐక్యమై ఒక బలమైన విప్లవ కమ్యూనిస్టు పార్టీగా ఏర్పడడానికి స్వాగతిస్తున్నామని. 16 రాష్ట్రాల నుండి 300 మంది పైగా ప్రతినిధులు హాజరవుతారని అన్నారు. ఉద్యమాల గుమ్మం అయిన ఖమ్మం చైతన్య దీపిక అలనాడు నైజామును గద్దె దింపిన ఆంధ్ర మహాసభకు నాయకత్వం వహించిన ఘన చరిత్ర రామచంద్ర అన్నారు.నిజమైన ఒక కార్మిక వర్గ పార్టీని నిర్మించడానికి అన్ని కమ్యూనిస్టు శక్తులు ఐక్యమయ్యే దిశగా ముందుకు రావాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంద హృదయపూర్వకంగా విజ్ఞప్తి చేస్తుందని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజా పందా రాష్ట్ర సెక్రటేరియట్ సభ్యులు కెచల రంగారెడ్డి అన్నారు పాశిస్తూ శక్తులకు వ్యతిరేకంగా పోరాటానికైనా దేశవ్యాప్తంగా ఒక శక్తివంతమైన సైదాంతిక రాజకీయ ఆర్థిక మరియు సాంస్కృతిక ఉద్యమాన్ని నిర్మించాలని ఇండియా మార్క్స్ నాజీ శక్తులను తూతునియల్ నిర్మూలించ చేయడానికి ముందుకు రావాలని పాశిస్తూ వ్యతిరేక శక్తులకు ప్రజలు ప్రజాస్వామ్యవాదులు మా పార్టీ సిపిఎంఎల్ మాస్ లైన్ హృదయపూర్వకంగా విజ్ఞప్తి



చేస్తుందని అన్నారు. మోడీ ప్రభుత్వం రాజ్యాంగం ద్వారా రాష్ట్రాలకు సంక్రమించిన ఫెడరల్ హక్కులను కాలరాస్తుందని అంతేకాదు బిజెపి ఆర్ఎస్ఎస్ సాంగ్ పరివార్ శక్తుల్ని అణిచిపెడుతున్నదని అందుకోసం రాష్ట్రాల పాలన యంత్రాంగాన్ని ఉపయోగించుకుంటుందని అంతటితో చాలక పార్లమెంటరీ సంస్థలపై నా సిపిఐ ఈ డి ఐ డి తైతార సంస్థల ద్వారా దాడులు చేస్తుందని అన్నారు. భారతదేశంలోని ఐక్య పార్టీ యొక్క కార్యక్రమానికి సంబంధించిన పత్రం ప్రపంచీకరణకు గురైన భారతదేశాన్ని అనేక సామ్రాజవాదాల శక్తులచే అణిచివేయబడిన మరియు దోపిడి గురైన పెట్టుబడిదారీ పూర్వ విశేషాలతో కూడిన వెనకబడిన ప్రతిపాదన దేశంగా పేర్కొందని అన్నారు. ఈరోజు పిండిప్రోలు రాయల వెంకట్ నారాయణ భవనంలో జరిగిన విలేకరుల సమావేశంలో సిపిఐ ఎంఎల్ రాష్ట్ర సెక్రటేరియట్ సభ్యులు రాయల చంద్రశేఖర్. గోకనపల్లి వెంకటేశ్వరరావు. కే రమా. బందెల వెంకయ్య. చిన్న చంద్రన్న. కమ్మ కోమటి నాగేశ్వరరావు. గండమల్ల రామయ్య. ఎస్ ఎల్ పద్మ. కే సూర్యం. రామకృష్ణ. ఎస్ వెంకటేశ్వర్లు. తిమ్మిడి హనుమంతరావు. ఎడ్లపల్లి నవీన్. కొత్తపల్లి వెంకట్ రెడ్డి. పి వెంకటస్వామి. బానోతు శంకర్. గోకినపల్లి సరోజినీ. కుంబజాడ భారతమ్మ. పసలాది వెంకన్న. పుసులూరి గిరిబాబు. గొడుగు విజయ్. మండల వెంకటేశ్వర్లు. పోలేపొంగు ఉప్పలయ్య. రాయల చిరంజీవి. వెన్నబోయిన శ్రీనివాసరావు. మీగడ సత్యం. ఆరంపల వెంకన్న తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఇట్లు సోమనపల్లి వెంకటేశ్వర్లు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా మండల కార్యదర్శి. ఫోటోలు ఉన్నవి

# బిజినా హాస్టల్లో కీచక ఉపాధ్యాయ లక్ష్మణరావు ను సస్పెండ్ చేయాలి

కూసుమంచి వాస్తవ తెలంగాణ:గిరిజన హాస్టల్లో కీచక ఉపాధ్యాయుడు లక్ష్మన్ రావుని సస్పెండ్ చేయాలి హాస్టల్ ముందు ధర్నా చేస్తున్న వామపక్ష విద్యార్థి యువజన సంఘాలు ఖమ్మం జిల్లా తిరుమలయపాలెం మండలం మాదిరిపురం గ్రామంలో గిరిజన అంటే ట్రైబల్ వెల్ఫేర్ హాస్టల్ నందు 20 తారీకు నాడు సాయంత్రం ఏడు గంటల ప్రాంతంలో కీచక ఉపాధ్యాయుడు లక్ష్మణరావు విద్యార్థుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించి తెలుగులో మార్కులు తక్కువ వచ్చినందున మార్కు ఒక దెబ్బ చొప్పున చెక్క డస్టర్ తోని విచక్షణ రైతంగా విద్యార్థుల పట్ల ప్రవర్తించటానికి తీవ్రంగా ఖండిస్తూ ఈరోజు హాస్టల్లో సందర్శిస్తూ వామపక్ష విద్యార్థి యువజన సంఘాలు డిమాండ్ చేస్తూ ఆర్సిఓ ఉమ్మడి జిల్లా ఆర్సిఓ గారిని కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ప్రగతిశీల యువజన సంఘం (పివైఎల్) ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి గొర్రెపాటి రమేష్ ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్యు) ఖమ్మం జిల్లా కార్యదర్శి మస్తాన్ (ఎస్ఎఫ్ఐ) జిల్లా కార్యదర్శి ప్రవీణ్ (ఏఐఎస్ఎఫ్) జిల్లా కార్యదర్శి రామకృష్ణ పాల్గొని మాట్లాడుతూ హాస్టల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాల్సిన ఉపాధ్యాయులు కీచకులుగా మారి విద్యార్థుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించటం సరైనది కాదని కీచక ఉపాధ్యాయుడు లక్ష్మణ్ పై తగు క్రిమినల్ చర్యలు తీసుకొని అతన్ని విడుదల నుంచి భర్త రఫ్ చేయాలని డిమాండ్ చేశారు అదేవిధంగా స్థానిక ఎమ్మెల్యే మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గారు హాస్టలను సందర్శించి మెరుగైన వసతులు కల్పించాలని రెగ్యులర్ పోస్టులను భర్తీ చేయాలని వారు డిమాండ్ చేశారు ఈ సందర్భంగా స్థానిక ఎస్సై



గారు సంఘటన స్థలానికి చేరుకొని అతని మీద క్రిమినల్ కేసు నమోదు చేసి వారి ని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడం జరిగింది విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదనకు గురి అయినారని తక్షణమే విద్యార్థులను మెరుగైన వైద్యం అందించి వారిని వారి పట్ల స్నేహపూర్వకంగా ఉండాలని వారు సూచించారు గిరిజన హాస్టల్స్ లో సమస్యలతో కొట్టుమిట్టాడుతున్న గిరిజన హాస్టల్ లకు ప్రత్యేకంగా జిల్లాకు ఆర్సిఓను కేటాయించాలని ఉమ్మడి జిల్లా ఆర్సిఓ పర్యవేక్షణలో నడుస్తున్న సమస్యల విలయతాండంగా ఉన్నాయని తక్షణమే ఖమ్మం జిల్లాకు ప్రత్యేక ఆర్సీఓను కేటాయించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ప్రగతిశీల యువజన సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు మాదారపు ఉమాశంకర్ జిల్లా సహాయ కార్యదర్శి బేతంపూడి నాగరాజు జిల్లా కోశాధికారి ఎస్కే షబ్బీర్ జిల్లా నాయకులు డి శంకర్ పిడిఎస్యు నాయకులు.ఎస్ఎఫ్ఐ నాయకులు మరియు తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# సిరిపురం యాదయ్య త్యాగం మరువలేనిది

ఖమ్మం వాస్తవ తెలంగాణ: సిరిపురం యాదయ్య త్యాగం మరువలేనిది తెలంగాణ ఉద్యమకారులు తెలంగాణ మలిదశ ఉద్యమంలో తన ప్రాణాలను తృణప్రాయంగా అర్పించిన అమరుడు సర్దార్ సిరిపురం యాదయ్య త్యాగం అనిర్వచనీయమైనదని తెలంగాణ ఉద్యమకారులు బొమ్మర రామ్మూర్తి బత్తుల సోమయ్య ములక సురేష్ పేర్కొన్నారు ఈరోజు సిరిపురం యాదయ్య వర్ధంతి సందర్భంగా దోకుపర్తి సుబ్బారావు ఆధ్వర్యంలో ఖమ్మంలోని అమరవీరుల స్తూపం వద్ద యాదయ్యకు కొవ్వొత్తుల తో ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా ఉద్యమకారులు మాట్లాడుతూ మలిదశ తెలంగాణ ఉద్యమంలో ప్రాణత్యాగాలు తెలంగాణ ఉద్యమాన్ని ఉవ్వెత్తున ఎగిసిపడేటట్లు చేశాయని వారి త్యాగాల పునాదుల మీదనే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని వారు ఆశించిన తెలంగాణను సాధించడానికి అందరం కృషి చేయాలని యాదయ్య నూనూగు మీసాల వయసులోని సామాజిక చైతన్య స్పృహతో తెలంగాణ ఉద్యమంలో పాల్గొని ఉస్మానియా యూనివర్సిటీ గేట్ వద్ద 2010 లో పెట్రోల్ తో ఆత్మబలిదానం చేసుకున్నాడని ఆ త్యాగాలు వృధా కాకూడదని అమరుల ఆశయాల సాధనకై శ్రమించాలని వారు అన్నారు ఒక సామాన్య మధ్యతరగతి కుటుంబ%శీ% లో జన్మించిన యాదయ్య చిన్నతనంలోనే తల్లిదండ్రులను కోల్పోయి అనాధగా జీవితాన్ని గడుపుతూ చివరికి అమరత్వ%శీ% తో తెలంగాణకు దిక్సూచిగా నిలిచారని ఆయన అన్నారు. ఖమ్మంలోని ట్యాంక్ బండి



పైన, ఉస్మానియా గేటు వద్ద సిరిపురం యాదయ్య విగ్రహాన్ని ప్రభుత్వం నెలకొల్పాలని ఆయన డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మంచి కంటి నరేష్, పగడాల నరేందర్, సతీష్, ఈదుల రాజేష్, అలవాల నాగేశ్వరావు, పోతురాజు రమాదేవి, దూదాస్ శ్రీనివాసరావు అశోక్ సింగ్ పెళ్లూరు విజయకుమార్ అంగడి బిక్షం రామాంజనేయులు ధనుంజయ్ వడ్డె బోయిన వెంకటేశ్వర్లు తాప్సి లింగయ్య నరసింహ గద్ద వెంకటరామయ్య తదితరులు పాల్గొన్నారు


# పోచమ్మ దేవస్థానం అధ్వర్యంలో కాలనీ కమాన్ లా ఏర్పాటు.

కీసర మండల వాస్తవ తెలంగాణ న్యూస్ :మేడ్చల్ జిల్లా నాగారం మున్సిపాలిటీలో ఈస్ట్ గాంధీనగర్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ మరియు శ్రీశ్రీశ్రీ పోచమ్మ అమ్మ వారి దేవస్థానం కమిటీల సంయుక్త అధ్వర్యంలో దాతల సహకారంతో (దాదాపు మూడున్నర లక్షల వ్యయంతో) ముఖ్య రహదారుల నుండి కాలనీ లోని పోచమ్మ గుడికి వెళ్ళే రోడ్ నెంబర్ 6 మరియు రోడ్ నెంబర్ 9 ఎంట్రన్స్ లలో నిర్మించిన ఆర్చ్ (కమాన్) లను, మరియు కాలనీ రోడ్లకు అమర్చిన రోడ్ నెంబర్ సైన్ బోర్డులను గుడికమిటి ప్రెసిడెంట్, కాలనీ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు మరియు స్థానిక కౌన్సిలర్ మాదిరెడ్డి వెంకటరెడ్డి గారిచే ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమం లో మాజీ వార్డ్ మెంబర్ గౌరక్క సత్యం సాగర్, కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్. కిష్టారెడ్డి, జనరల్ సెక్రటరీ వంకోజు శ్రావణ్ కుమార్, రాపోల్ ప్రవీణ్, అడ్వైసర్ ఎన్జీకె మూర్తి, హన్మంతు రెడ్డి, డేవిడ్ రాజు, కమిటీ సభ్యులు లింగారెడ్డి, జస్వంత్ సింగ్, %ఎ%.



వెంకటరమణ, రాజిరెడ్డి, వినోద్, బాలమల్లేష్, భూపతిరెడ్డి, ఖాజా, నరేష్ గౌడ్, సుదర్శన్, వి.మల్లేష్ గౌడ్, నర్సింగ్ రావు మరియు పలువురు కాలనీ వాసులు పాల్గొన్నారు.

# పేద రోగులకు సిఎంఆర్ఎఫ్/ఎల్ఓసీ ఒక వరం



VEMULA SRINIVASULU, LLM., MBA.,
O.S.D. TO CHIEF MINISTER
GOVERNMENT OF TELANGANA

Room No.30, 6th Floor, Dr.B.R.Ambedkar Telangana Secretariat Hyderabad. Ph.No. 040-23450466 Fax No. 040-23459944

CHIEF MINISTER'S OFFICE

Lr. No. 1548/CMRF-LOC/2024, Dated: 20-02-2024

To
The Director,
M/s Nizams Institute Of Medical Sciences, Punjagutta, Hyderabad-82(R).

Sir,

Sub:- CMRF-Sanction of LOC Under CMRF to M/s Nizams Institute Of Medical Sciences, Punjagutta, Hyderabad-82(R) towards treatment of individuals-Reg.

Ref:- 28. Letter from the Sri Malla Reddy Chamakura , MLA - Medchal, dt.:19-02-2024

@@@

The Hon'ble Chief Minister desires that the treatment of Sri. K. Agi Reddy, S/o Sri. A. Raji Reddy, H.NO. 9-88/15, East Gandhi Nagar, Nagaram, Keesara Mandal, Medchal - Malkajgiri District. to be extended as the Hon'ble Chief Minister has assured for sanction of an amount of Rs.90,000/-(Rupees Ninety Thousand Only).

Necessary action may please be taken for providing treatment to the individual and send the bill after completion of the treatment.

With best wishes,

Yours sincerely,

( Vemula Srinivasulu )

Copy to:
Sri Malla Reddy Chamakura ,
MLA - Medchal
Copy to:
Sri. K. Agi Reddy,
S/o Sri. A. Raji Reddy,
H.NO. 9-88/15, East Gandhi Nagar, Nagaram, Keesara Mandal, Medchal - Malkajgiri District.



కీసర మండల వాస్తవ తెలంగాణ న్యూస్ :మేడ్చల్ జిల్లా నాగారం మున్సిపాలిటీ 9వ వార్డు ఎస్వీ నగర్ కాలనీలో నివసించే కొక్కొండ ఆగి రెడ్డి వెరికోస్ వేన్స్ వ్యాదితో బాధపడుతూ నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న విషయం తెలిసి స్థానిక కౌన్సిలర్ కోమిరెల్లి అనిత సుధాకర్ రెడ్డి మేడ్చెల్ నియోజకవర్గం శాసనసభ్యులు చామకురా మల్లారెడ్డి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరు అయిన 90,000/ రూపాయల ఎల్ఓసి లేఖను నాగారం మున్సిపాలిటీ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి చేతుల మీదుగా బాధితుని కుటుంబ సభ్యులకు అందచేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు అనారోగ్యంతో బాధపడుతున్న ఎందరో రోగులకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఒక వరం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో స్థానిక కౌన్సిలర్ కోమిరెల్లి అనిత సుధాకర్ రెడ్డి,కరుణాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకంలో ఫీల్డ్ సిబ్బంది బద్ధకం పై ఆగ్రహం





తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : ఉపాధి హామీ పథకంలో సెక్రెటరీ టి ఏ ఫీల్డ్ అసిస్టెంట్లు రికార్డులను ఎప్పటికప్పుడు అప్డేట్ చేస్తుండాలని అడిషనల్ పీడీ విరోజా తెలిపారు, తూప్రాన్ మండల కేంద్రంలో ఉపాధి హామీ పథకం 14వ విడత సామాజిక తనిఖీ ప్రగతి నివేదిక సమావేశంలో ఆమె మాట్లాడారు ఫీల్డ్ అసిస్టెంట్లు టెక్నికల్ అసిస్టెంట్లు సెక్రెటరీలు తో సహా అందరూ అధికారులు ఉపాధి హామీ పథకం అమలుపై నిర్లక్ష్యం బద్ధకం వహిస్తున్నారని నిర్లక్ష్యం తగదని ఆమె హెచ్చరించారు సామాజిక తనిఖీలు 1,19,408 రూపాయలు దుర్వినియోగం అయ్యాయని సంబంధిత రికార్డులు అందజేస్తే తగ్గే అవకాశాలు ఉన్నాయని తెలిపారు, అలాగే అధికారుల నిర్లక్ష్యానికి 7000 రూపాయలు ఫైన్ వేసినట్లు ఆమె తెలిపారు ,వేసిన ఫైన్ ను వెంటనే చెల్లించాలని లేదంటే సాలరీ నుండి తీసుకోవడం జరుగుతుందని అన్నారు ,ఇంత నిర్లక్ష్యంగా వహించిన అధికారులను ఆమె తీవ్రంగా మందలించారు ఇక్కడ రూల్ కార్ చేయడం లేదని రిజిస్టర్ రిజిస్టర్లు రాయడం లేదని సెక్రెటరీ ఫీల్డ్ ఆఫీసర్లు వెరిఫికేషన్ చేయలేదని ఎంపీడీవో ఎంపీవోలు కూడా కనీసం తనిఖీలు కూడా చేయకపోవడం వారి నిర్లక్ష్యాని ఆమె మందలించారు మల్కాపూర్ లో లక్ష మొక్కలలో పదివేల మొక్కలు కూడా లేవని కనీసం నీరు పోయడం లేదన్నారు ప్రతి గ్రామంలో ప్రతి నెల చివరి శుక్రవారం రోజున రోజు కార్ దివస్ జరపాక్షి ఉండగా ఒక్కరు కూడా జరుపకపోవడాన్ని ఆగ్రహం వ్యక్తం చేశారు రోజుగా దివస్ రోజున అన్ని సమస్యలను చర్చించడానికి అవకాశం ఉంటుందని అలాంటిదే జరుపుకపోవడం అధికారులు పట్టించుకోకపోవడం నిదర్శనం అన్నారు క్రీడా ప్రాంగణాలలో పనులు చేయకుండా పనులు చేసినట్లు బిల్లులు డ్రా చేశారని రికవరీ చేస్తామని అన్నారు అధికారులకు కనీసం సంతకాలు పెట్టడానికి కూడా బద్ధకం మంచిది కాదన్నారు కొన్ని గ్రామాలలో 90 నుండీ 95 శాతం మొక్కలు సంరక్షించడం సిబ్బందిని అభినందించారు ఈ సందర్భంగా ఎంపీడీవో వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ సామాజిక తనిఖీ ఉన్నదని తెలిసినప్పటికీ సామాజిక తనిఖీ సిబ్బంది రెండు రోజుల్లో మీ తప్పులను ఎత్తి చూపారని వచ్చే సమావేశానికి అధికారులు రికార్డులను సరిచూసుకొని ఎలాంటి తప్పులు లేకుండా రావాలని అన్నారు కనీసం సంతకం పెట్టడానికి కూడా బద్ధకం సిబ్బందికి తగదని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో అంబుడ్స్ మెన్ ప్రభాకర్ హెచ్ఆర్ రాజేందర్ రెడ్డి ఎంపీడీవో వెంకటేశ్వర్ రెడ్డి ఎస్ ఆర్ పి శ్రీకాంత్ ఎంపీపీ గడ్డి స్వప్న వెంకటేష్, సెక్రటరీలు, ఫీల్డ్ అసిస్టెంట్లు టెక్నికల్ అసిస్టెంట్లు సిబ్బంది పాల్గొన్నారు

# వేముల వీరేశంను సన్మానించిన అంబేద్కర్ యువజన సంఘం



రామన్నపేట - వాస్తవ తెలంగాణ న్యూస్ :యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం బోగారం గ్రామానికి చెందిన అంబేద్కర్ యువజన సంఘం నాయకులు నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం స్వగృహంలో కలిసి శాలువలతో సన్మానించారు. ఈ సందర్భంగా బోగారం గ్రామంలో విగ్రహ దాత కునూరు సాయికుమార్ గౌడ్ సహకారంతో గ్రామంలో అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశమును సహకారం కోరగా స్పందిస్తూ అంబేద్కర్ యువజన సంఘానికి ఎల్లవేళలా నా వంతు సహాయ సహకారాలు అందిస్తారని హామీ ఇచ్చారు. మీరు వెంట పాల్గొన్నవారు యువజన సంఘం అధ్యక్షుడు మేడి కృష్ణ విగ్రహ కమిటీ గౌరవ అధ్యక్షులు మేడి యాదయ్య కోశాధికారి మేడి నరసింహ. చింతల మల్లేష్ మేడి ఆంజనేయులు మేడి మేడి సాయిబాబా మల్లేష్ మేడి నరసింహ తాత. మేడి ముఖేష్ తదితరులు పాల్గొన్నారు.

# కుత్బుల్లాపూర్ లో పేకాట స్థావరంపై బాలనగర్ ఎస్ ఓ టి పోలీసులు దాడి

## 12 మంది పేకాటరాయుళ్లు అరెస్ట్ రూ 1, 76,190 స్వాధీనం

కుత్బుల్లాపూర్ (వాస్తవ తెలంగాణ న్యూస్): కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధిలోని పద్మా నగర్ ఫేస్ -1 లో మల్లికార్జున అనే వ్యక్తి గుట్టు చప్పుడు కాకుండా నిర్వహిస్తున్న పేకాట స్థావరంపై బాలనగర్ ఎస్ ఓ టి పోలీసులు దాడి చేసి 12 మందిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి రెండు పెద్ద ప్లేయింగ్ కార్డ్స్ బాక్సులు, రూ 1,76,190 స్వాధీనం చేసుకున్నారు. వీరంతా హైదరాబాద్ నగరంలోని వివిధ ప్రాంతాలకు చెందిన రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులుగా పోలీసులు గుర్తించారు. పేకాట స్థావరం నిర్వహిస్తున్న మల్లికార్జున కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధిలోని కల్పనా సొసైటీ, శ్రావణ్ కుమార్, శ్రీకృష్ణ, శివకుమార్, మాధవరావు అల్వాల్ ప్రాంతానికి, ఎస్.కె మొహమ్మద్, రమణ, రాఘవరెడ్డి సూరారం, మోహన్ సురేష్ ఏఎస్ రావు నగర్, జెంగేళ్ల ఎస్వీఆర్ కుమార్, చింతల్, విక్కీ కుమార్ కావేరి హిల్స్ మాదాపూర్, చెంగారావు దూలపల్లి తదితర ప్రాంతాలకు చెందిన వారిగా తెలిసింది.



# ఎక్సైజ్ అధికారులను సన్మానిస్తున్న గీత కార్మికులు

**కల్లుగీత కార్మికుల సమస్యలను పరిష్కరించండి**

రామన్నపేట - వాస్తవ తెలంగాణ న్యూస్ :కల్లుగీత కార్మికుల సంక్షేమానికి చొరవ చూపాలని కల్లు గీత కార్మిక సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా నాయకులు రామన్నపేట ఎక్సైజ్ సీఐ బదిలీపై వెళ్లిన నాగ లత ను సన్మానించి నూతన బాధ్యతలు స్వీకరించిన బానోజీ నాయక్ కు స్వాగతం పలికారు. రామన్నపేట ఎక్సైజ్ కార్యాలయంలో కలిసి కల్లుగీత కార్మిక సమస్యలను పరిష్కరించాలని ప్రతి గ్రామంలో ఈత చెట్లను పెంచి కల్లుగీత కార్మికులు నూతన సభ్యత్వాలను ఇవ్వాలని పెండింగ్లో ఉన్న ఎక్స్‌గ్రేస్ వెంటనే ఇవ్వాలని నూతనంగా ఏర్పడిన గ్రామపంచాయతీలను విడదీస్తూ నూతన లైసెన్సులు ఇప్పించాలని కోరారు ఇట్టి కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా ఉపాధ్యక్షులు బావడ్లపల్లి బాలరాజు జిల్లా నాయకులుబత్తుల లక్ష్మయ్య గౌడ్ కునూరు మల్లేశ%శీ% రామన్నపేట మండల కార్యదర్శిపులిబిక్షం చౌటుప్పల్ మండల అధ్యక్షులు మారగొని అశోక్ గౌడ్ మండల నాయకులు మాల్లేగోని లక్ష్మయ్య పల్సంఅంజయ్య గౌడ మారగోని పెద్దులు గౌడ్ పల్లె సత్య%శీ% పాల్గొన్నారు.



# ఎస్సీ మోర్చా తెలంగాణ అధికార ప్రతినిధిగా ఏలూరి శ్యామ్

రామన్నపేట - వాస్తవ తెలంగాణ న్యూస్ :రామన్నపేట మండలం మునిపంపుల గ్రామానికి చెందిన ఏలూరి శ్యామ్ గ్రామంలో విద్యార్థి నాయకుడిగా ఏబీవీపీ గ్రామ శాఖ అధ్యక్షులు మొదలైన రాజకీయ ప్రస్తావనం మండలం జిల్లా మొదలుకొని రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా ఎదుగుతూ బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా మొదలుకొని యాదాద్రి భువనగిరి జిల్లా బీజేవైఎం జిల్లా అధ్యక్షులుగా నిరుద్యోగుల పట్ల నాటి ప్రభుత్వం నిరంకుశ వైఖరిని ఖండిస్తూ నిరంతరం నిరుద్యోగ సమస్యపై కొట్లాడడం జరిగింది అట్టి విషయాలపై రాష్ట్ర పార్టీ కార్యవర్గం దళితుల సమస్యల పైన హక్కుల పోరాటం సామాజిక అంశాలు కుల వివక్షత పై పోరాడాల్సిన అవసరం ఎంతైనా ఉందని. నాపై నమ్మకంతో అధికార ప్రతినిధిగా ఎన్నుకున్నందుకు రాష్ట్ర కార్యవర్గానికి జిల్లా కార్యవర్ గం మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేస్తూ మాట్లాడుతూ దళిత సమాజం ఒకసారి ఆలోచన చేసి ప్రపంచంలో భారతదేశ అభివృద్ధి ఆర్థిక వ్యవస్థబలోపితం కోసం దేశానికి ముచ్చటగా మూడవసారి ప్రధానమంత్రిగా నరేంద్ర మోడీ ఉండాలని అందరూ ఆ దిశగా ఆలోచన చేసి ఎన్నుకోవాల్సిన అవసరం ఉన్నదని ఈ సందర్భంగా అన్నారు.



# బిజెపి సంకల్ప యాత్రను జయప్రదం చేయండి

**బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు కన్నెకంటి వెంకటేశ్వరాచారి**

రామన్నపేట - వాస్తవ తెలంగాణ న్యూస్ :యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట పట్టణ కేంద్రంలో గురువారం నిర్వహించే బిజెపి విజయ సంకల్ప బస్సు యాత్రను విజయవంతం చేయాలని ఆ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు, సింగిల్విండో డైరెక్టర్ కన్నెకంటి వెంకటేశ్వర చారి కోరారు. ఈ మేరకు బుధవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. మధ్యాహ్నం మండల కేంద్రంలోని సుభాష్ సెంటర్లో రోడ్ షోలో కామారెడ్డి ఎమ్మెల్యే కాటేపెల్లి వెంకట రమణారెడ్డి పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు జిల్లా, మండల నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని కోరారు.



# రామన్న పేట ఎక్సైజ్ సీఐగా అర్ బాలోజీ నాయక్

రామన్నపేట - వాస్తవ తెలంగాణ న్యూస్ :ఎక్సైజ్ సర్కిల్ సీఐ అర్ బాలోజీ నాయక్ బాధ్యతలు స్వీకరించారు. తుంగతుర్తి నుండి రామన్నపేట కి బదిలీ పై వచ్చారు. ఇక్కడ పని చేసిన సీఐ జి.నాగలత రామన్నపేట నుండి బోధన్ కి బదిలీ అయ్యారు. ఎక్సైజ్ సీఐ అర్ బాలోజీ నాయక్ మాట్లాడుతూ రామన్న పేట ఎక్సైజ్ సర్కిల్ పరిధిలోని రామన్నపేట చౌటుప్పల్, నారాయణపురం,మండలాల పరిధిలో బెల్ట్ షాపు లు, గంజాయి, మాదకద్రవ్యాలను అరికట్టేందుకు కృషి చేస్తానన్నారు. అక్రమ మద్యం రవాణాకు పాల్పడినా, మాదకద్రవ్యాలపై ఎలాంటి సమాచారం ఉన్నా తమకు సమాచారం ఇవ్వాలని కోరారు.




# రామన్న పేట ఎస్ ఐ గా పి. మల్లయ్య

రామన్నపేట - వాస్తవ తెలంగాణ న్యూస్ :యాదాద్రి భువనగిరి రామన్నపేట నూతన ఎస్ఐ గా పి మల్లయ్య బుధవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. యాదగిరిగుట్ట నుండి సాధారణ బదిలీపై రామన్న పేటకు వచ్చినట్లు అయిన తెలిపారు.ఈ సందర్భంగా నూతన ఎస్ఐ పి. మల్లయ్య మాట్లాడుతూ శాంతిభద్రతల పర్యవేక్షణ కొరకు ప్రజల సహకరించాలని కోరారు. అలాగే చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాటుపడితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదన్నారు.




Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala ,(M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph: 8499902850/ RNI NO:TEL TEL02028